# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

ఆదివారం 12, జులై 2026 16 పేజీలు







అశ్వారావుపేటప్రభాతవార్త దమ్మపేట ఫోర్జరీ వ్యవహారంలో అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. బతికున్న మళ్ళ సత్యం అనే రైతు మరణించినట్లుగా డెత్‌సర్టిఫికెట్ పొంది., మందలపల్లికి చెందిన మరొకరు వారసురాలిగా 5 ఎకరాల భూమిని తన పేరుతో మ్యుటేషన్ చేసుకున్న సంఘటన ఇప్పుడు రాష్ట్రవ్యాప్త సంచలనమైంది.

## దమ్మపేట తహశీల్దార్‌కి
# సూటి ప్రశ్నలు

- మీ సంతకం ఫోర్జరీ అయినట్లు మీరెప్పుడు గ్రహించారు
- మ్యుటేషన్ సమయంలో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ని మీరు చూడలేదా
- ఎఫ్ఎంసి జారీ చేసి ఉంటే మీకు తెలియాలికదా
- అందుకు మీరు నోటిపై చేసి ఉంటారు కదా
- పరిశీలించకుండా సంతకాలు ఎలా చేస్తారు
- పైగా ఇది ఏజన్సీలో హక్కుల మార్పిడి
- అంత అజాగ్రత్తగా ఎలా వ్యవహరించారు
- ఫామ్ 6 వరకే జిపిఓ బాధ్యత కదా
- ఫోర్జరీ నేరానికి లబ్దిదారే బాధ్యులవ్వాలి
- మీ కార్యాలయాన్ని భ్రష్టుపట్టిస్తున్న ఆ అనధికార శక్తి ఎవరు
- వ్యవహారం మీరనుకున్నంత తేలిగ్గా లేదు సార్

2లో

ఇంటిలిజెన్సీ దీనిపై లోతైన అధ్యయ నం మొదలెట్టింది. దమ్మపేట రెవెన్యూలో జరుగుతున్న అవినీతిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇప్పటికే ఉన్నతస్థాయిలో ఆదేశాలు వెలువడినట్లు తెలుస్తున్నది. కాగా ఈ ఎపిసోడ్‌ని జాగ్రత్తగా గమనిస్తే ఆసక్తికర అంశాలు గోచరిస్తాయి. అవేమిటో పరిశీలిద్దాం.



- భూ భారతి విజయవంతమైన అమలుకు భూ రీసర్వేనే కీలకం
- మార్చి2027 నాటికి మూడు విడతల్లో రీసర్వే పూర్తి చేయాలి
- రీసర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ. 60
- సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

ఖమ్మం బ్యూరో , ప్రభాతవార్త: భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీసర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. భూ రీసర్వే, భూ భారతి అమలు, సదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, 2లో

## భూ రీసర్వేను అత్యంత
# ప్రాధాన్యతగా చేపట్టాలి...

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..

# సత్తుపల్లి సింగరేణిలో ఉద్రిక్తత..

బాయిబాట కొచ్చిన కవిత కు చుక్కఎదురు.. కవితను కార్మిక నాయకులను అడ్డగించిన పోలీసులు.. గేట్ పగలగొట్టి లోనకొచ్చిన కార్మికులు....

సత్తుపల్లి జూలై 11 ప్రభాతవార్త : ఖమ్మం జిల్లా సత్తుపల్లి సింగరేణి జేవీఆర్ ఓసీ2లో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన బాయిబాట కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. కార్మికుల సమస్యలు తెలుసుకోవటానికి ఎస్ఎంఎస్ యూనియన్ నాయకులతో శనివారం సత్తుపల్లి జేవిఆర్‌ఓసి 2కు వచ్చిన టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవితకు సింగరేణి అధికారులు గేట్లకి తాళాలు వేసిలోపలికి అనుమతించకపోవడంతో 2లో



## గిరిజనాభివృద్ధే కనకన్న

# లక్ష్యం




## పేదోడి గుండెచప్పుడు... కోరం

- రెండున్నర ఏళ్ల ప్రజాపాలనలో ఎన్నో అడుగులు
- అన్నా అంటే నేనున్నా అంటూ చేయి చేయి కలుపుతూ ముందడుగు
- నియోజకవర్గ అభివృద్ధికి రూ 750 కోట్ల నిధులు
- ఇల్లెందుకు ప్రతిష్టాత్మకమైన రూ 200 కోట్ల ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

**ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పై స్పెషల్ స్టోరీ**

- నియోజకవర్గంలో నర్సింగ్ కాలేజ్ ఏర్పాటుకు ప్రయత్నాలు
- ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి సొంతింటి కల సాకారం
- కనకన్న చతురతతో సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో 100 సక్సెస్
- పార్టీ క్యాడర్లో ఉత్సాహం నింపుతూ బలోపేతానికి నిరంతర కృషి
- రెండున్నర ఏళ్ల ప్రజాపాలనలో రాజకీయ చతురతతో ప్రత్యేక ముద్ర

ఇల్లందు, జూలై 11, ప్రభాతవార్త: ఇల్లందు నియోజకవర్గ రాజకీయాల్లో కోరం కనకయ్య పేరు ఇప్పుడు కేవలం ఎమ్మెల్యేగా మాత్రమే కాదు.. ప్రజల మధ్య ఉండే నాయకుడిగా వినిపిస్తోంది. గిరిజన ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని అడుగులు వేస్తూ, పేద ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన ప్రత్యేక శైలిని ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా నిరంతరం అధికార యంత్రాంగంతో సమన్వయం చేస్తూ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నారు. రెండున్నర ఏళ్ల కాలంలో అభివృద్ధి, సంక్షేమం, విద్య, గిరిజన ప్రాంతాల పురోగతి, రాజకీయ సమన్వయం వంటి అంశాల్లో కోరం కనకయ్య తనదైన ముద్ర వేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు.

## దమ్మపేట తహశీల్దార్‌కి

# సూటి ప్రశ్నలు

మొదటిపేజీ తరువాయి

### తహశీల్దార్ అజాగ్రత్తగా మ్యుటేషన్ ఇచ్చేశారా

మళ్ళ సత్యం అనే వ్యక్తి బతికుండగానే.,ఆయన చనిపోయినట్లు డెత్ సర్టిఫికెట్ జారీ అవ్వడం.,మండలపల్లి మహిళ ఒకరు తనకి ఏకైక కుమార్తెగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌లోకి వచ్చేయడం.,ఈ సర్టిఫికెట్ ఆధారంగా మాత్రమే తహశీల్దార్ మ్యుటేషన్ చేయడం జరిగింది. కాగా దీన్లో ఒకరు "జిపిఒ" మరొకరు "తహశీల్దార్" ఈ ఇద్దరే ఇప్పుడు సమాధానం చెప్పుకోవాలి. దీనిపై జిపిఒ అనంతలక్ష్మి ప్రభాతవార్తతో మాట్లాడుతూ.,జనన మరణాల రిజిస్టర్ తనవద్ద ఉండదని.,కార్యదర్శి ఫైల్ పుటప్ చేసి తనవద్దకు తెచ్చి తనను నమ్మించి సంతకం చేశారని, ఇందులో దమ్మపేట తహశీల్దార్ కార్యాలయాన్ని నాశనం చేస్తున్న ఓ అనధికార శక్తి పాత్రపై తాను ఫిర్యాదు చేస్తున్నానని.,ఫామ్6 వరకే తాను సమాధానం చెప్పుకోవాలి తప్ప.,ఆ తర్వాత జరిగిన ఎఫ్ఎంసి తతంగానికీ తనకు ఎలాంటి సంబంధం అధికారికంగానే ఉండదని వివరించారు. నిజమే ఆమె చెబుతున్నదాంట్లో అసత్యమేమీ లేదు. ఎందుకంటే "డెత్‌సర్టిఫికెట్" నకిలీదా కాదా అనేది ఎలాగూ తేలుతుంది. ఎందుకంటే ఎవరైతే చనిపోయారంటున్నారో వారు బతికే ఉన్నారు కాబట్టి అందుకు బాధ్యులైనవారిని విచారణలో తేలుస్తారు. ఐతే ఇక్కడే ధర్మసందేహాలు మొదలయ్యాయి. ఎలా అంటే.,డెత్ సర్టిఫికెట్ ఆధారంగా తహశీల్దార్ మాత్రమే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ చేస్తారు. అందుకు చాలా తంతు కూడా ఉన్నది. 15రోజుల పాటు నోటీస్ప్ చేయడం అభ్యంతరాలు పిలవడం ఇవన్నీ ఉన్నాయి కదా. మరి అలాంటప్పుడు రాంనరేష్ సంతకంతోనే ఫోర్జరీ చేయబడిన ఓ ఎఫ్ఎంసి సర్టిఫికెట్ అదే రాంనరేష్ ముందుకు వచ్చినప్పుడు.,కేవలం ఈ డాక్యుమెంట్ ఆధారంగా మాత్రమే ఆయన మ్యుటేషన్ చేయాల్సి ఉన్నప్పుడు.,అసలీ సంతకం తనదా కాదా అని కూడా చూసుకోకుండా మ్యుటేషన్ ఎలా ఆమోదించారు. ఏవిధంగా తన తంబ్ వేసి సత్యం పేరు తొలగించారు. 15 రోజుల పాటు నోటీస్‌పై చేశామా లేదా, అసలీ సర్టిఫికెట్ ఎలా పుట్టింది..అనే కనీస అవగాహన తహశీల్దార్‌కి లేదంటే ఆయన నిర్లక్ష్యంగానైనా ఉండి ఉండాలి.,లేదా మరొకటేదైనా అయి ఉండాలి. అనేక అనుమానాలు సహజంగానే కలుగుతాయి కదా.

### ఇలాంటప్పుడు తహశీల్దార్ విధులేమిటి

ఇండియన్ రెవెన్యూ అండ్ క్రిమినల్ లా ప్రకారం ఏదేని భూయాజమాన్య హక్కుల బదలాయింపు సందర్భంగా తహశీల్దార్ చాలా జాగ్రత్తగా డాక్యుమెంట్లు పరిశీలించి తీరాలి. ఎలాంటి నిర్లక్ష్యం కూడదు. క్రాస్ ఇంటు ఇల్లీగల్ టెరిటరీ అండ్ క్రిమినల్ లయబిలిటీ కింద సంబంధిత తహశీల్దార్ అక్రమానికి నేరుగా బాధ్యత వహించాలి. 1). బిఎన్ఎస్ సెక్షన్ 254 కింద పబ్లిక్ సర్వెంట్ తప్పుడు డాక్యుమెంట్లను అవి తప్పుడు డాక్యుమెంట్లని తెలిసీ వాటిని వినియోగించి ఇతరులకు నష్టం చేస్తే శిక్షార్హులవుతారు. 2).బిఎన్ఎస్ సెక్షన్లు 336,340 కింద ఫోర్జరీ డాక్యుమెంట్ల ద్వారా ఒకరి ఆస్తి మరొకరికి మారిపోతే అందుకు బాధ్యులైనవారిపై క్రిమినల్ చర్యలు చేపట్టవచ్చు. 3).బిఎన్ఎస్ సెక్షన్ 61 ద్వారా ఓ సంతకం ఫోర్జరీ ద్వారా ఎవరైతే నేరుగా లాభపడతారో.,వారే ఆ ఫోర్జరీకి బాధ్యులవుతారు. అంతేకాదు అలాంటి వారికి పరోక్షంగా లబ్ధి చేకూర్చేందుకు సహకరించిన అధికారులూ ఈ క్రిమినల్ కాన్స్పిరసీ కిందకే వస్తారు. ఇప్పుడు చెప్పండి.,మీ సంతకాన్ని అసలు మీరెప్పుడు గుర్తించారు తహశీల్దార్ సార్. మ్యుటేషన్ చేసేప్పుడు చూడలేదా. చూడకపోతే అది కూడా తప్పేకదా. బాధిత సత్యం రోడ్డెక్కి తాను బతికేఉన్నానని గొంతెత్తాక అప్పుడు గమనించారా. తన సంతకాన్ని ఎవరో ఫోర్జరీ చేశారని అప్పుడుగానీ మీకు తెలియలేదా. ఇదేం వ్యవస్థ. ప్రతి దాంట్లో ఏవో లోపాలుంటాయి గానీ మరీఇంతలా గాడితప్పుతుందా. పైగా జిపిఒ తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని అన్నారు. పాత ఐపిసి సెక్షన్ 468 ఏం చెప్పింది. "ఫోర్జరీ ఫర్ ది పర్పస్ ఆఫ్ ఛీటింగ్" అన్నారు. అంటే ఎవరైతే ఒక ఫోర్జరీ ద్వారా లాభపడతారో వారే ఆ వివాదాస్పద సంతకానికి (కృష్ణన్ సిగ్నేచర్) ప్రాసిక్యూట్ చేయబడతారు. ఇక్కడ లబ్ధిపొందింది జిపిఒ అనంతలక్ష్మి కాదు. ఎవరైతే అక్రమంగా ఏజన్సీ చట్టాలకు తూట్లు పొడిచి.,బతికున్న వ్యక్తిని చంపారో వారు కదా. రేపటినుంచి చట్టపరమైన అనేక అంశాలను వెల్లడించడం జరుగుతుంది.

## సత్తుపల్లి సింగరేణిలో ఉద్రిక్తత..

### బాయిబాట కొచ్చిన కవిత కు చుక్కఎదురు..

### కవితను కార్మిక నాయకులను అడ్డగించిన పోలీసులు..

### గేట్ పగలగొట్టి లోనకొచ్చిన కార్మికులు....

**సత్తుపల్లి జూలై 11 ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి సింగరేణి జేవీఆర్ ఓసీ2 లో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన బాయిబాట కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. కార్మికుల సమస్యలు తెలుసుకోవటానికి ఎస్ఎంఎస్ యూనియన్ నాయకులతో శనివారం సత్తుపల్లి జేవిఆర్‌ఓసి 2 కు వచ్చిన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవితకు సింగరేణి అధికారులు గేట్లకి తాళాలు వేసిలోపలికి అనుమతించ పోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం టీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కవిత గేట్లు తోసుకుని లోపలికి వెళ్లారు. సింగరేణిలోనిఅమ్మవారి దేవాలయంలో టిఆర్ఎస్ అధినేత్రి కవిత ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలపై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంపై తీవ్ర విమర్శలు చేశారు.సత్తుపల్లి సింగరేణి యాజమాన్యం, కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. హెచ్ఎంఎస్ యూనియన్ నిజాలు చెబుతుంటే వాటిని జీర్ణించుకోలేక పోలీసులను అడ్డం పెట్టుకున్నారని కవిత విమర్శించారు. కార్మికుల హక్కుల కోసం గేట్లు బద్దలు కొట్టి అయినా లోపలికి రావాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. హెచ్ఎంఎస్ యూనియన్‌ను లోనికి రాకుండా గేట్లకు తాళాలు వేశారని, కార్మికులకు అండగా నిలవాల్సిన, ఐఎన్టీయూసీ, ఏఐటియుసి, యూనియన్లు యాజమాన్యంతోసంపనిచేస్తున్నాయని మండిపడ్డారు. ఏఐటీయూసీ యూనియన్ సిగ్గుపడాలని, దమ్ముంటే కార్మికుల హక్కులను కాపాడాలని సవాల్ విసిరారు.సింగరేణి ఆసుపత్రిని కేవలం రెండు పడకలతో నడుపుతున్నారని, కార్మికుల సంక్షేమం, వెల్ఫేర్, అభివృద్ధిని పూర్తిగా నిర్ల ్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇల్లందు, మణుగూరులో ఉన్న పరిస్థితి సత్తుపల్లికి రాకూడదని, కొత్తగా వచ్చే సింగరేణి గనులను ప్రైవేట్‌కు అప్పగించవద్దని కవిత డిమాండ్ చేశారు.కార్మికుల పక్షాన ప్రశ్నించేందుకు వచ్చిన వారిని అడ్డుకోవడం సరైన విధానం కాదని, హెచ్ఎంఎస్ యూనియన్ తరఫున జీఎంకు లేబర్ కోర్టుకు ఈడుస్తామని తెలిపారు. కార్మికుల హక్కులను కాలరాస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల హక్కులను అణగదొక్కుతోందని, ఆ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. కార్మికుల హక్కుల కోసం హెచ్ఎంఎస్ యూనియన్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.ఈనెల 20 నుండి రిలే నిరాహార దీక్షలకు దిగుతాం...సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సరైన ప్రకటన చేయలేకపోతే ఈనెల 20 నుంచి హెచ్ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు గాంధేయవాద పద్ధతిలో చేయటానికి నిర్ణయించామని టిఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎంతోమంది సింగరేణిలో రిటైర్మెంట్ కు వస్తున్న దృష్ట్యా డిపెండెంట్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న ఎంతోమంది నిరాశతో ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల యొక్క సమస్యలను అర్థం చేసుకొని ఈనెల 20వ తారీకు లోపు ప్రకటన చేయకపోతే రిలే నిరాహారక దీక్ష ద్వారాకాంగ్రెస్ సర్కార్ మెడ లు వంచి తీరుతామని ఈసందర్భంగా కవిత హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు బోడ జనార్దన్, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు, సారన్న, సెంట్రల్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్చార్జి గుట్టు కరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వనం నాగేందర్, కిషన్ నాయక్, సత్తుపల్లి ఇన్చార్జి జాగృతి సాగర్, ఎస్ఎంఎస్ నాయకులు ఆంజనేయులు, అస్కార్ ఖాన్, వరకుంట శ్రీనివాస్, సందీప్ రెడ్డి, ఉమామహేశ్వరరావు, రాము, తదితరులు పాల్గొన్నారు.

## భూ రీసర్వేను అత్యంత

# ప్రాధాన్యతగా చేపట్టాలి...

### రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..

### భూ భారతి విజయవంతమైన అమలుకు భూ రీసర్వేనే కీలకం

### మార్చి2027 నాటికి మూడు విడతల్లో రీసర్వే పూర్తి చేయాలి

### రీసర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ. 60 చెల్లింపు

### సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

### ఇళ్ల నిర్మాణాలు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీని వేగవంతం చేయాలి

### ఆగస్టు 15 నాటికి ప్రతి విద్యార్థికి ఒక జత యూనిఫాం అందించాలి

### భూ రీసర్వే, ఇందిరమ్మ ఇండ్లు, సాదా బైనామా దరఖాస్తులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే రాష్ట్రవ్యాప్తంగా భూ రీసర్వేను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు.భూ రీసర్వే, భూ భారతి అమలు, సదాబైనామా దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్‌కే ఇళ్ల పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై మంత్రి, శనివారం ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణిని రద్దు చేసి భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని, రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. భూ భారతి అమల్లోకి వచ్చి 15 నెలలు పూర్తయినా ప్రజల అంచనాలకు పూర్తిస్థాయిలో చేరలేకపోయామని తెలిపారు.ధరణి కాలంలో పెండింగ్‌లో ఉన్న 9.26 లక్షల సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం భూ భారతిలో అవకాశం కల్పించి, హైకోర్టు సమస్యను కూడా పరిష్కరించినప్పటికీ అధిక సంఖ్యలో దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉందని, తిరస్కరణ లకు గల కారణాలను గుర్తించి పరిష్కరించా లని అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం సమర్థవంతంగా అమలు కావాలంటే భూ రీసర్వే తప్పనిసరి అని మేధావులు సూచించడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇందు కోసం శిక్షణ పొందిన లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని, రెగ్యులర్ సర్వేయర్లు, లైసెన్స్ సర్వేయర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉద్యోగం లేదా రెగ్యులరైజేషన్ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టుగా నక్షాలు లేని 413 ప్రాంతాల్లోని ఐదు గ్రామాల్లో నిర్వహించిన రీసర్వేతో 95 శాతం వరకు భూ సమస్యలు పరిష్కారమయ్యాయని తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి ములుగుమాడు గ్రామ రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేశారని గుర్తు చేశారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే చేపట్టినట్లు తెలిపారు. రీసర్వేకు అవసరమైన అత్యుత్తమ నాణ్యత గల పరికరాలను జిల్లా స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు ముందు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్లు భూ రీసర్వేను అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అవసరమైన సిబ్బంది,పరికరాలు, మౌళిక వసతులు సమకూర్చాలని ఆదేశించారు.ప్రతి నెల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామని, మార్చి2027 నాటికి మూడు విడతల్లో రీసర్వే పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రీసర్వేలో పనిచేసే లైసెన్స్ సర్వేయర్లకు ఎకరానికి రూ.50తో పాటు రవాణా, ఇతర ఖర్చుల కోసం మరో రూ.10 చెల్లించి మొత్తం రూ.60 అందజేస్తామని తెలిపారు. చెల్లింపులు వెంటనే జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధుల్లో చేరని లైసెన్స్ సర్వేయర్లకు గడువిచ్చి, గడువులోగా చేరని వారి లైసెన్సులు రద్దు చేయాలని ఆదేశించారు. లైసెన్స్ సర్వేయర్లకు బీమా, సామాజిక భద్రత కల్పించే చర్యలు కూడా తీసుకుంటామని వెల్లడించారు. ఒక సర్వే నంబరులో కొంత భూమి మాత్రమే ప్రభుత్వ అవసరాలకు సేకరించినప్పటికీ మొత్తం భూమిని నిషేధిత జాబితాలో ఉంచడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించి నోటీసులు త్వరిత గతిన జారీ చేయాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వచ్చిన 6,500 రెవెన్యూ సమస్యల్లో 98 శాతం సమస్యలకు భూ రీసర్వేతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను ప్రస్తుత స్థితిలోనే లబ్ధిదారులకు అందజేసి, మిగిలిన పనులకు నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. నిధులు విడుదలైనా పనులు చేపట్టని చోట్ల బాధ్యులైన అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేసి గుడిసెల్లో నివసించే కుటుంబాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, మొదటి విడతలో మంజూరు కాని అర్హుల ఇళ్లను కూడా రెండవ విడతలో చేర్చి మంజూరు చేయాలని సూచించారు. ఇసుక, కంకర సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ తొలి విడతలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీసర్వేను నవంబర్ లోపు పూర్తి చేయాలని, రెండవ విడతలో మరో 70 గ్రామాల్లో మార్చి2027లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. రీసర్వే పూర్తయితే సాదాబైనామా దరఖాస్తుల తిరస్కరణలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో గుడిసెలను గుర్తించిన వాటిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేసి ఆగస్టు నాటికి రెండు లక్షల ఇళ్ల లక్ష్యాన్ని చేరుకోవాలని, పెండింగ్‌లో ఉన్న 2బీహెచ్‌కే ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు.సెర్ప్ సీఈవో దివ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థుల యూనిఫాంలన్నీ స్వయం సహాయక సంఘాల మహిళా టైలర్ల ద్వారానే కుట్టిస్తున్నామని తెలిపారు. టెండర్ ఆలస్యంతో వస్త్రం ఆలస్యంగా వచ్చినప్పటికీ జూలై 15లోపు రెసిడెన్షియల్ బాలికలకు, జూలై 30లోపు బాలురకు యూనిఫాంలు అందించాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని ప్రతివిద్యార్థికి కనీసం ఒక జత యూనిఫాం అందేలా కలెక్టర్లు, డీఆర్‌డీఏ, గురుకులాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ పొందిన స్వయం సహాయక సంఘాల టైలర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో భూ రీసర్వే చేపట్టామని, నాలుగు యంత్రాలను సీఎస్ఆర్ నిధుల ద్వారా కొనుగోలు చేశామని తెలిపారు. గ్రామాల మధ్య సరిహద్దు సమస్యలపై ప్రత్యేక సమన్వయంతో ముందుకు సాగుతున్నామని, భూ రీసర్వేపై ప్రజలు ఎంతో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సర్వే అనంతరం నోటీసులు జారీ చేస్తుండగా ఇప్పటివరకు కుటుంబ వివాదాలు మినహా పెద్దగా అభ్యంతరాలు రాలేదన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ ఎన్. శ్రీనివాస్, తహసీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్ ఏహెచ్‌టీయూ భరోసా సేవలపై అవగాహన

<u>దుమ్ముగూడెం ప్రభాతవార్త :</u>

దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పాఠశాల లో మై ఛాయ్సెస్ ఫీల్డ్ వర్కర్ సింధు భరోసా సెంటర్ ఉమెన్ సేఫ్టీ వింగ్ అధికారి సంధ్యారాణి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు



శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో షీ టీమ్స్ సేవలు మానవ అక్రమ రవాణా నివారణ చర్యలు మై ఛాయ్సెస్ భరోసా కేంద్రం అందిస్తున్న సేవల గురించి వివరించారు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారుసోషల్ మీడియా మరియు మొబైల్ ఫోన్ అధిక వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, యుక్తవయస్సులో ఎదురయ్యే ఆకర్షణలు వాటి వల్ల ఏర్పడే ప్రమాదాల గురించి వివరించారు విద్య యొక్క ప్రాముఖ్యత భవిష్యత్ లక్ష్యాల సాధనలో చదువు పాత్ర గురించి విద్యార్థులకు తెలిపారువిద్యార్థులు తమ సమస్యలను నిర్భయంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులతో పంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సున్నం సమ్మయ్య బోధనా సిబ్బంది ఏ జె ప్రభాకర్ జ్యోతి కుమార్ శ్రీధర్ శ్రీనివాస్ రావు దశమి బాబు నరసింహారావు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# దుమ్ముగూడెం లో శ్రీశక్తి భవన నిర్మాణానికి శంకుస్థాపన

<u>దుమ్ముగూడెం ప్రభాతవార్త :</u>

దుమ్మగూడెం గ్రామపంచాయతీ దుమ్ముగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ శక్తి భవన నిర్మాణానికి దుమ్ముగూడెం ఎంపీడీవో వివేక్ రామ్ దుమ్ముగూడెం పంచాయతీ సర్పంచ్ పెద్ది చిన్నక్క శనివారం



శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగాఎంపీడీవో వివేక్ రాం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఇటువంటి భవనాలు ఎంతో ఉపయోగపడతాయని ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఇవి వేదికగా ఉంటాయని తెలిపారు శ్రీ శక్తి భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు సుమారు పది లక్షల రూపాయల నిధులతో ఈ నూతన భవనాన్ని నిర్మించనున్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్ ఉప సర్పంచ్ బైరెడ్డి సతీష్ గ్రామపంచాయతీ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు కెల్లా శేఖర్ లంకా ప్రసాద్ డ్వాక్రా మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ పడిసిరికు ఎమ్మెల్యే ఘనసత్కారం

<u>భద్రాచలం, ప్రభాతవార్త:</u>

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన పిడిసిరి శ్రీనివాస్‌ను శనివారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజలకు మరింత చేరువగా పనిచేయాలని సూచించారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షి స్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భీమవరపు వెంకటరెడ్డి, చింతాడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ స్కూళ్ల ఫీజులు నియంత్రించాలి

**ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని వినతి: బీఆర్ఎస్వీ**

<u>భద్రాచలం, ప్రభాతవార్త :</u>

భద్రాచలం మండలంలోని విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బీఆర్ఎస్వీ నాయకులు స్థానిక మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రమాకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలోని ప్రైవేట్ పాఠశాలలు



విచ్చలవిడిగా ఫీజులు పెంచి పేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నాయని ఆరోపించారు. విద్యను వ్యాపారంగా మార్చకుండా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, డిజిటల్ బోధన వంటి మౌలిక వసతులను మెరుగుపరచాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా మారేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సమస్యలను అధికారులు నిరక్ష్యం చేస్తే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ భద్రాచలం నియోజకవర్గ నాయకులు కీసరి యువరాజు, ఇమంది నాగేశ్వరరావు, గొడ్ల రాజు, విజయగిరి సాయిహర్షిత్, దామెర్ల సంపత్, రంజిత్ కుమార్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో కాంగ్రెస్ కమిటీ చురుకైన భాగస్వామ్యం

<u>బూర్గంపహాడ్, ప్రభాతవార్త:</u>

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్ ప్రక్రియలో



భాగంగా బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాగినేనిప్రోలు గ్రామంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి సారథ్యంలో, స్థానిక బూత్ కమిటీ ఏజెంట్ల సమక్షంలో నాగినేనిప్రోలు రెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని 216, 218, 219 వ బూత్‌ల వద్ద కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు, తొలగింపు, సవరణలకు సంబంధించిన వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని ఓటర్లకు సహాయం అందించారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న యువకుడు మృతి

<u>దుమ్ముగూడెం ప్రభాతవార్త :</u>

దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక గ్రామ శివారులో ఈనెల 4వ తేదీన ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీ కొట్టిన సంఘటనలో కొత్తూరు నారాయణపురం గ్రామానికి చెందిన మర్మం చందు అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన అశ్వాపురం మండలం కట్టంవారిగూడెం గ్రామానికి చెందిన యేనిక కార్తీక్ ( 21) అనే యువకుడు ఖమ్మం లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు




# స్థానికంగా నివాసం ఉండకుండా ఏజెన్సీ అలవెన్స్ పొందుతున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**ప్రజలను మోసం చేస్తున్న అధికారులను ఉపేక్షించొద్దు**

**ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలి**

**కామేపల్లి మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మణ్ రావు**

<u>కామేపల్లి, జూలై 11 ప్రభాతవార్త:</u>

కామేపల్లి మండలం తో పాటు ఇల్లందు నియోజకవర్గం లోని పలు ఏజెన్సీ మండలాల్లో వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తూ స్థానికంగా నివాసం ఉండకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏజెన్సీ అలవెన్స్



పొందుతున్న అధికారులపై ప్రభుత్వం వెంటనే విజిలెన్స్ లేదా ఉన్నతస్థాయి విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కామేపల్లి మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మణ్ రావు శనివారం డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఏజెన్సీ అలవెన్స్‌ను కల్పిస్తోందన్నారు. అయితే కొందరు అధికారులు ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించకుండా సమీప పట్టణాల్లో ఉంటూ రోజూ రాకపోకలు చేస్తూనే ఏజెన్సీ అలవెన్స్ పొందుతున్నారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారులు తమ బాధ్యతలను విస్మరించి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే అది ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. అత్యవసర సమయాల్లో అధికారులు అందుబాటులో లేక పోవడంతో గిరిజనులు, ఏజెన్సీ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకొని అన్ని శాఖల్లో సమగ్ర విచారణ చేపట్టి, స్థానికంగా నివాసం ఉండకుండా ఏజెన్సీ అలవెన్స్ పొందుతున్న అధికారుల వివరాలను వెలుగులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అలవెన్స్ పొందినట్లు తేలితే, సంబంధిత అధికారుల నుంచి ఆ మొత్తాన్ని వసూలు చేయడంతో పాటు శాఖాపరమైన, అవసరమైతే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల పన్నుల రూపంలో వచ్చే ప్రతి రూపాయి ప్రజా ప్రయోజనాలకే వినియోగించబడాలని, ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి తప్పనిసరిగా స్థానికంగా నివాసం ఉంటూ ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించేలా ప్రభుత్వం కఠినమైన పర్యవేక్షణ వ్యవస్థ ను అమలు చేయాలని మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మణ్ రావు విజ్ఞప్తి చేశారు.

# ముచ్చర్ల ఏన్కూరు ప్రధాన రహదారిపై బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

<u>కామేపల్లి, జూలై 11 ప్రభాతవార్త:</u>

కామేపల్లి మండలం ముచ్చర్ల ఏన్కూర్ ప్రధాన రహదారిపై బిజెపి పార్టీ ఆధ్వర్యం లో శనివారం ధర్నా నిర్వహించారు. ముచ్చర్ల నుండి మద్దులపల్లి వరకు దెబ్బతిని ప్రమాదభరితంగా ఉన్న ఆర్ అండ్ బి రహదారిలో తక్షణమే మరమ్మతులు నిర్వహించి రోడ్డు ప్రమాదాలు నివారించి ప్రజలు, రైతులు, ప్రయాణికుల నిండు ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు జర్పల రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా శ్రీను నాయక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పోలూరి రామ చంద్రయ్య, రాష్ట్ర నాయకులు భాగం రంగారావు, మండల ప్రధాన కార్యదర్శి జర్పల కృష్ణ నాయక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# చిక్కా వెంకటేశ్వర్లు చిత్రపటానికి నివాళులు

<u>కామేపల్లి, జూలై 11 ప్రభాతవార్త:</u>

కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన చిక్కా వెంకటేశ్వర్లు చిత్రపటానికిఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుదీర్ఘకాలం విద్యా వాలంటీర్ గా పనిచేసి అనారోగ్య కారణాలతో ఇటీవల వెంకటేశ్వర్లు మృతి చెందారు. శనివారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమం లో వారు పాల్గొని నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.. ప్రాథమిక పాఠశాల పొన్నెకల్లు ఉపాధ్యాయ బృందం వారి సతీమణికి 5000 రూపాయలు, నిత్య వసరాలను ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయులు లీలా వినోద, బి.సీతారాం, ఈ.నాగన్న, జి.లింగా నాయక్, బి.వీరన్న, శంకర్, అంగన్వాడీ టీచర్ పి. జ్యోతి, గ్రామస్తులు వడియాల కృష్ణారెడ్డి, వల్లభనేని అశోక్ పాల్గొన్నారు.

# పోలవరం ముంపు ముప్పుపై మౌనం వీడాలి

**బ్యాక్‌వాటర్ వాస్తవాలను ప్రజల ముందుంచాలి**

**వరదలపై అధికార యంత్రాంగం సమన్వయంతో కదలాలి**

**అసంపూర్తి కరకట్టను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి**

**కల్లూరి, రావులపల్లి డిమాండ్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌తో భద్రాచలానికి పొంచి ఉన్న ముంపు ముప్పుపై ప్రభుత్వాలు మౌనం వీడి వాస్తవాలను ప్రజల ముందుంచాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయకులు కల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గోదావరి ఉగ్రరూపం దాల్చిన ప్రతిసారీ హడావుడి చేయడం, వరదలు తగ్గగానే సమస్యను గాలికొదిలేయడం అధికార యంత్రాంగానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. రాబోయే వరదలను దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కదిలి ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని వారు స్పష్టం చేశారు.పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంతో భద్రాచలం, పరిసర ప్రాంతాలకు ఎంతమేర ముంపు ప్రమాదం ఉందనే అంశంపై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నదని, శాస్త్రీయ నివేదికలు, బ్యాక్‌వాటర్ లెక్కలను దాచిపెట్టకుండా బహిర్గతం చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. భద్రాచలం మనుగడను ప్రశ్నార్థకం చేసే ప్రమాదంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై మరొకరు నెపం నెట్టడం మాని శాశ్వత పరిష్కారం చూపాలని హెచ్చరించారు.వరదల నుంచి భద్రాచలాన్ని రక్షి ంచాల్సిన కరకట్ట నిర్మాణం అసంపూర్తిగా ఉండటం పాలకుల నిరక్ష్యాన్లికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడకుండా పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. వర్షాకాలంలో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించి పట్టణం నుంచి మారుమూల ఏజెన్సీ గ్రామాల వరకు నిరంతర పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు.గిరిజన గ్రామాలు విషజ్వరాల గుప్పిట్లో చిక్కుకున్న తర్వాత వైద్య బృందాలను పరుగులు పెట్టించడం కాకుండా ముందస్తుగానే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైన మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచి ప్రతి గిరిజన గ్రామంపై ఆరోగ్య శాఖ ప్రత్యేక నిఘా పెట్టాలని కోరారు.భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పనుల్లో నాణ్యతకు తిలోదకాలు ఇవ్వొద్దని స్పష్టం చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న పనుల్లో రాజీకి తావులేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, భక్తుల సౌకర్యాలు, ఆలయ ప్రతిష్ఠకు అనుగుణంగా అభివృద్ధి పనులు సాగాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నరాటి ప్రసాద్ కంచర్ల జమలయ్య, కంభం మెట్టు శ్రీను, మా రెడ్డి శివాజీ మీసాల భాస్కరరావు, ఎస్వీఎస్ నాయుడు, భద్రాద్రి వెంకటేశ్వరరావు, మహేష్, సాధన పల్లి సతీష్ వేణు గుంజ రామారావు, సత్తినేడు సాయిరాం, రుద్ర బ్రదర్స్, చింతల రామరాజు తదితరులు పాల్గొన్నారుమీరు ఇచ్చిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని, వాస్తవాలను మాత్రమే ప్రతిబింబిస్తూ, విశ్లేషణాత్మక ధోరణిలో, పత్రిక ప్రచురణకు అనువుగా రూపొందించిన వార్త:బూస్టింగ్ హెడ్డింగులు:పోలవరం ముంపుపై ప్రభుత్వాలు మౌనం వీడాలిబ్యాక్‌వాటర్ లెక్కలు బహిర్గతం చేయాలని డిమాండ్భద్రాచలం రక్షణకు కరకట్ట పనులు వేగవంతం చేయాలివరదలపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలిగిరిజన గ్రామాల్లో ముందస్తు వైద్య శిబిరాలు అవసరంఆలయ అభివృద్ధి పనుల్లో నాణ్యతకు రాజీ వద్దుప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దు: సీపీఐకేంద్ర-రాష్ట్రాలు నెపాల రాజకీయాలు మానాలివరదలు తగ్గగానే సమస్యను మరవొద్దుభద్రాచలం భవిష్యత్‌పై స్పష్టత ఇవ్వాలని డిమాండ్పోలవరం ముంపు ముప్పుపై మౌనం వీడాలిబ్యాక్‌వాటర్ వాస్తవాలను ప్రజల ముందుంచాలిఅసంపూర్తి కరకట్టను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలివరదలపై అధికార యంత్రాంగం సమన్వయంతో కదలాలి

సీపీఐ నేతలు కల్లూరి ,

రావులపల్లి భద్రాచలం ప్రభాతవార్త :

పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ ప్రభావంతో భద్రాచలం, పరిసర ప్రాంతాలకు పొంచి ఉన్న ముంపు ముప్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మౌనం వీడి వాస్తవాలను ప్రజల ముందుంచాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యుడు రావులపల్లి రవికుమార్ డిమాండ్ చేశారు. శనివారం భద్రాచలంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ, గోదావరి వరదలు వచ్చినప్పుడే హడావుడి చేసి, నీరు తగ్గిన వెంటనే సమస్యను మరచిపోవడం అధికార యంత్రాంగానికి పరిపాటిగా మారిందని విమర్శించారు.రాబోయే వరదలను దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, వైద్య, మున్సిపల్ తదితర అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని కోరారు. పోలవరం బ్యాక్‌వాటర్ కారణంగా భద్రాచలానికి ఎంత మేర ముంపు ప్రమాదం ఉందో ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని, శాస్త్రీయ నివేదికలు, బ్యాక్‌వాటర్ అంచనాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.భద్రాచలం భవిష్యత్తును ప్రభావితం చేసే అంశంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై మరొకరు నెపం నెట్టుకోవడం మానుకుని శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని వారు సూచించారు. వరదల నుంచి పట్టణాన్ని రక్షి ంచాల్సిన కరకట్ట నిర్మాణం ఇప్పటికీ అసంపూర్తిగా ఉండటం పాలకుల నిరక్ష్యాన్లికి నిదర్శనమని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న కరకట్ట పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి భద్రాచలానికి శాశ్వత రక్షణ కల్పించాలని కోరారు.వర్షాకాలంలో పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించి పట్టణంతో పాటు ఏజెన్సీ గ్రామాల్లోనూ నిరంతర పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, విషజ్వరాలు ప్రబలిన తర్వాత స్పందించడం కాకుండా ముందస్తుగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి గిరిజన గ్రామంపై ఆరోగ్యశాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరారు.భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండకూడదని, కోట్లాది రూపాయల ప్రజాధనంతో జరుగుతున్న పనులపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ నాయకులు నరాటి ప్రసాద్, కంచర్ల జమలయ్య, కంభంమెట్టు శ్రీను, మారెడ్డి శివాజీ, మీసాల భాస్కరరావు, ఎస్వీఎస్ నాయుడు, భద్రాద్రి వెంకటేశ్వరరావు, మహేష్, సాధనపల్లి సతీష్, వేణు, గుంజ రామారావు, సత్తినేడు సాయిరాం, రుద్ర బ్రదర్స్, చింతల రామరాజు పాల్గొన్నారు.




# భద్రాచలం




# ఓపీఎస్ కోసం భద్రాద్రిలో ఉద్యమ శంఖారావం

**వీ వాంట్ ఓపీఎస్ నినాదాలతో ఎమ్మెల్యే క్యాంప్ చీ కార్యాలయానికి భారీ ర్యాలీ...**

**ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ**

*భద్రాచలం, ప్రభాతవార్త:*

తెలంగాణలో సీపీఎస్ (కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్) రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలనే డిమాండ్ మరోసారి బలంగా వినిపించింది. భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి సన్నిధిని వేదికగా చేసుకుని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (గిళీదిశిళీనిగీ) ఆధ్వర్యంలో ప్రారంభమైన ఖీజన జాగరణ యాత్రఖీ శనివారం భద్రాచలంలో విశేష స్పందన పొందింది.ప్రత్యేక పూజల అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ ఆగస్టు 23న నిర్వహించనున్న ఖీచలో హైదరాబాద్ఖీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆలయ ఉత్తర ద్వారం నుంచి వందలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు బైక్ ర్యాలీ, యాత్ర బస్సుతో కలిసి "వీ వాంట్ ఓపీఎస్" నినాదాలు చేస్తూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు.ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుతో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్ సీపీఎస్ విధానంలోని లోపాలను వివరించి, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే ఓపీఎస్ అమలు చేయాలని కోరారు. ఈ మేరకు సంఘ నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు.స్థితప్రజ్ఞ మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలిత రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో ఓపీఎస్ అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టి, రాష్ట్రంలోని సుమారు 2.6 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయ కుటుంబాలకు భరోసా కల్పించేలా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులేనని పేర్కొంటూ, వారి న్యాయమైన డిమాండ్‌ను ముఖ్యమంత్రి దృష్టికి ప్రత్యేకంగా తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నాగునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, సురేష్, మల్లికార్జున్, వెంకటేష్, మహాదేవ్, చంద్రకాంత్, రాఘవేంద్రతో పాటు భద్రాద్రి జిల్లాకు చెందిన వందలాది మంది సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలతో వెట్టి చాకిరీ సరికాదు

**నేటి నుంచి సమస్యలపై పాదయాత్ స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్**

*భద్రాచలం ప్రభాతవార్త :*

చాలీచాలని వేతనాలతో బతుకుబండి లాగుతున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలపై పనుల భారం మోపుతూ ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించడం దారుణమని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాటి ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షురాలు గోనె మనణి తో కలిసి నరాటి ప్రసాద్ మాట్లాడారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతల సంక్షేమంలో కీలక భూమిక పోషిస్తున్న అంగన్వాడీలను ఆదుకోవాల్సి న ప్రభుత్వమే అదనపు విధుల పేరుతో వేధింపులకు గురిచేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు.ప్రభుత్వ నిరక్ష ్యం, అధికార యంత్రాంగం నిర్వాకంతో అంగన్వాడీ వ్యవస్థ క్రమంగా కుప్పకూలుతోందని ఆరోపించారు. కనీస సౌకర్యాలు, అవసరమైన వనరులు సమకూర్చకుండా కేంద్రాలను గాలికొదిలేసి, మరోవైపు అంగన్వాడీలపై పనుల భారం మోపడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే అనేక అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు పడే ప్రమాదం ఉందనిఅయన హెచ్చరించారు.అంగన్వాడీ టీచర్లకు బీఎల్ఓ విధులు అప్పగించడం కేంద్రాల నిర్వహణను పూర్తిగా దెబ్బతీస్తోందన్నారు. ఓటరు జాబితాల సవరణ, ఇంటింటి సర్వేల పేరుతో వారిని వీధుల వెంట తిప్పుతూ అసలు బాధ్యతలకు దూరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాలు మూతపడితే చిన్నారుల పూర్వ ప్రాథమిక విద్య, పౌష్టికాహారం, గర్భిణులు, బాలింతలకు అందాల్సి న సేవలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. అంగన్వాడీలను బీఎల్ఓ విధుల నుంచి తక్షణమే మినహాయించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల వేళ అంగన్వాడీలకు హామీల వర్షం కురిపించిన పాలకులు అధికారంలోకి వచ్చాక వారి గోడును పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సి న బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందన్నారు. అంగన్వాడీలకు గౌరవప్రదమైన వేతనం, ఉద్యోగ భద్రత, పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించి పెండింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, నెలకు 18 వేల వేతనం అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించి మౌలిక సదుపాయాలు కల్పించాలని, అధికారుల రాజకీయ నాయకుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం చెవికెక్కించేలా నేటి నుంచి పాదయాత్ర చేపడుతున్నట్లు ప్రకటించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పడుతున్న కష్టాలను ప్రజల ముందుంచి ప్రభుత్వ నిరక్ష్యాన్ని ఎండగడతామన్నారు. అంగన్వాడీల సహనాన్ని చేతగానితనంగా భావిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లపై స్పందించాలని కోరారు. సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తే అంగన్వాడీల ఆగ్రహం ఉద్యమ ఉప్పెనగా మారుతుందని, రాష్ట్రవ్యాప్తంగా బలమైన పోరాటాలకు సిద్ధమవుతామని నరాటి హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవి కుమార్, వేల్పుల మల్లికార్జున్, మండల రాజు, రత్నకుమారి చిన్నారి, కంభం మెట్టు శ్రీనివాస్ మా రెడ్డి శివాజీ ఎస్వీఎస్ నాయుడు మీసాల భాస్కరరావు భద్రాద్రి వెంకటేశ్వరరావు మహేష్,గుంజ రామారావు, సత్తినేడు సాయిరాం, రుద్ర బ్రదర్స్, చింతల రామరాజు తదితరులు పాల్గొన్నారు



# సర్ నిబంధనాలతో..కోడళ్లలకు కష్టాలు..!

**2002 నాటి పత్రాల కోసం కార్యాలయాల చుట్టు ప్రదక్షిణలు..**

**అనేక మంది మహిళల ఓటు హక్కు ప్రమాదంలో..?**

**ప్రభుత్వం..ఎన్నికల సంఘం వెంటనే స్పష్టత ఇవ్వాలంటున్న ప్రజలు**

*.ఏన్కూరు, జూలై 11, ప్రభాతవార్త :*

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్..ఎస్ ఐఆర్)ప్ర క్రియ..బోగస్..డబుల్ ఎంట్రీలను తొలగించే లక్ష్యంతో కొనసాగుతున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం సాధారణ ఓట ర్లకు..ముఖ్యంగా వివాహం అనంతరం ఇతర జిల్లాలు..రాష్ట్రాల నుంచి అత్తింటికి వచ్చిన మహిళలకు తీవ్ర ఇబ్బం దులు ఎదురవుతున్నాయి.2002 నాటి ఓటరు జాబితా లేదా..తల్లిదండ్రుల ఓటరు వివరాలను సమర్పించాలని కోరుతున్న నేపథ్యంలో అనేకమంది మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అత్తింట ఓటు కోసం..పుట్టింటి ఆధారాలు తప్పనిసరా..?**

వివాహము తర్వాత కొత్త గ్రామంలో ఓటరుగా నమోదైన అనేకమంది మహిళలు..ప్రస్తుతం 2002 నాటి తమ తల్లి దండ్రుల ఓటరు జాబితా వివరాలు..వంశ వృక్షానికి సంబంధించిన ఆధారాలు సమర్పించాలని బిఎల్ వోలు సూచి స్తున్నారని చెబుతున్నారు.రెండు దశాబ్దాల కిందటి రికార్డులు అందుబాటులో లేకపోవడంతో మహిళలు కార్యాల యాలు చుట్టు తిరుగుతున్నారు.ఇతర జిల్లాలు..రాష్ట్రాలకు చెందిన వారికి ఈ సమస్య మరింత క్లిష్టంగా మారింది.

**ఓటు హక్కు పై ఆందోళన :**

అవసరమైన పత్రాలు సమయానికి లభించకపోవడంతో చాలా మంది మహిళలు తమ ఓటు నమోదు పూర్తవు తుందా..లేదా అనే ఆందోళనలో ఉన్నారు.కొందరు ఈ ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులతో ఓటు నమోదు ప్ర యత్నాన్నే విరమించుకుంటున్నట్లు సమాచారం.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు..పరిపాలన ఇబ్బందుల కార ణంగా దెబ్బ తినకూడదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**బిఎల్ వోలకు పరీక్షగా మారిన ప్రక్రియ :**

ఓటర్ల ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేయడం..వివరాలు సేకరించడం..వాటిని ఆన్లైన్ లో నమో దు చేయడం వంటి బాధ్యతలతో బిఎల్ వోలు కూడా తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు.2002 ఓటరు జాబితాలో ని నియోజకవర్గం..గ్రామం..పోలింగ్ కేంద్రం..సీరియల్ నెంబర్ వంటి వివరాలను గుర్తించడం కష్టంగా మారింది.పా త జాబితాలను మొబైల్ లో పరిశీలిస్తూ ఒక్కో ఇంటికి వెళ్లి వివరాలను సేకరించడం సమయం తీసుకుంటుందని తెలుస్తుంది.

**నిరక్షరాస్యుల పరిస్థితి మరింత దయనీయం :**

చదువుకున్న వారికే ఈ ప్రక్రియ క్లిష్టంగా ఉంటే..నిరక్షరాస్యులు..వృద్ధులు..సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుం దనే ప్రశ్న తలెత్తుతుంది.ఫారాలు ఎలా నింపాలి..ఏ పత్రాలు సమర్పించాలి అనే విషయంలో చాలామందికి స్పష్టత లేక అయోమయం నెలకొంది. అధికారులు..బిఎల్ వోలు సహాయం చేస్తారని చెబుతున్నప్పటికీ అది క్షేత్ర స్థాయిలో ఎంత వరకు సాధ్యమవుతుందన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వం..ఎన్నికల సంఘం మానవీయ దృక్పథంతో వ్యవహరించాలి :

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైన హక్కు.అలాంటి హక్కును సాంకేతిక..పరిపాలనా కార ణాలతో కోల్పోయే పరిస్థితి రాకుండా ప్రభుత్వం..ఎన్నికల సంఘం వెంటనే స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.వివాహిత మహిళలు..ఇతర జిల్లాలు లేదా రాష్ట్రాల నుంచి వచ్చిన ఓటర్లకు ప్రత్యేక స డలింపులు..ప్రత్యామ్నాయ ధ్రువీకరణ విధానాలు..అమలు చేయాలని సూచిస్తున్నారు.ప్రత్యేక సమగ్ర సవరణ ల క్ష్యం పారదర్శక ఓటరు జాబితా రూపొందించడమే అయినప్పటికీ నిజమైన ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా వి ధివిధానాలను సరళి కృతం చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు అభ్రాయపడుతున్నారు.అర్హులైన ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా ప్రభుత్వం..ఎన్నికల అధికారులు..తక్షణ చర్యలు తీసుకోవాలని వారు వి జ్ఞప్తి చేస్తున్నారు.



## ప్రతి ఓటరు చైతన్యం కావాలి

**ఎమ్మెల్యే కోరం కనకయ్య, మేకల మల్లి బాబు యాదవ్**

*కామేపల్లి,జూలై 11 ప్రభాతవార్త:*

ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (సర్ )2026లో భాగంగా గత నెల 25న తెలంగాణ తోపాటు 16 రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల గణన ప్రక్రియ ప్రారంభమైందని,దా నికి గాను బిఎల్వోలు ఇంటికి వచ్చి ఎన్యుమరేషన్ ఫారం ను ఇవ్వడం జరుగుతుందని, దానిని జాగ్రత్తగా నింపి తిరిగి బిఎల్ఓ కు ఇవ్వాల్సి న అవసరం ఉందని, ఈ విషయమై ప్రతి ఓటరు చైతన్యంగా ఉండి నిరక్ష్యం చేయకుండా ఓట్లను కాపాడుకోవాల్సి న అవసరం ఉందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నియోజక వర్గం స్థాయిలో విస్తృత ప్రచారం చేస్తూ ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారని, అదే విధంగా ఓటర్లకు సహకరించడానికి కాంగ్రెస్ పార్టీ పరంగా బిఎల్ఎ లను ఏర్పాటు చేయడం జరిగిందని,వారు అందుబాటులో ఉంటారని,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ తెలిపారు. శనివారం కామేపల్లి మండలం కొమ్మినేపల్లి బి ఎల్ ఓ, గ్రామ కార్యదర్శి జి.శంకర్ ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న నేపథ్యంలో మల్లి బాబు యాదవ్ ఇంటికి విచ్చేసి, ఎన్యుమరేషన్ ఫారాలను ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాన్ని ఎలాంటి లోపాలు లేకుండా నింపి బిఎల్ఓ కు ఈనెల 24 లోగా తిరిగి ఇవ్వాలని, అప్పుడే వారి పేరు ఓటర్ల జాబితాలో ప్రచురించడం జరుగుతుందని, లేని పక్షంలో అర్హులై ఉండి కూడా ఓటును పోగొట్టుకోవాల్సి న అవసరం ఉంటుందని, ఓటే కదా పోతే పోయిందిలే అని నిరక్ష్యం వహించ కూడదని, రాబోయే రోజులలో ఓట్లను పరిగణన లోకి తీసుకొని ప్రభుత్వం పథకాలను అమలు చేసే అవకాశం ఉందని తెలిపారు. దేశంలో కొత్తగా చొరబడిన వారు, ఒకే వ్యక్తి రెండు మూడు చోట్ల ఓట్లు కలిగి ఉండిన వారు, చనిపోయిన వారు ఓట్లకు అనర్హులని, అలాంటి వారి ఓట్లు తొలగించాల్సి న అవసరం ఉన్నప్పటికీ, ఎన్యుమరేషన్ ఫారం లు సరిగా అవగాహన లేక నింప లేకపోతే బి ఎల్ వో లు,బిఎల్ఏలు దగ్గరుండి ఫారంలు నింపించాల్సి న అవసరం ఉందని, లేకపోతే అర్హులైన ఓట్లు తొలగించబడే అవకాశం ఉందని, నిర్దేశించిన ఈనెల 24వ తేదీని పొడిగించే అవకాశం కూడా లేదని ఎన్నికల సంఘం ప్రకటించడం జరిగిందని తెలిపారు.పేర్లలో ఏమైనా మార్పులు ఉంటే బిఎల్వోలు దగ్గర ఫారం 6, ఫ్నార. 8 ద్వారా సరి చేయించుకోవచ్చని, ఒకవేళ ఒకచోట కాకుండా రెండు మూడు చోట్ల ఓట్లు కలిగి ఉన్నవారు శిక్షార్హులతారని తెలిపారు. కావున ప్రతి ఓటరు జాగ్రత్తగా ఉండాలని, ఫారం ను జాగ్రత్తగా నింపి ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి శంకర్, గ్రామ పంచాయతీ సిబ్బంది నాగపురి వంశీ,బిఎల్ఏ లు పాటిబండ్ల ప్రసాద్,బానోత్ రాములు, జక్కంపూడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు



## గరిడేపల్లి లో పిడుగుపాటు బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే కనకయ్య, గోపాల్ రెడ్డి పరామర్శ

**బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా**

*కామేపల్లి, జూలై 11 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో పిడుగుపాటుతో దెబ్బతిన్న భట్టు సునీత ఇంటిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి శనివారం పరిశీలించారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పారు.ప్రభు త్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ కంసలి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఫత్తే మహమ్మద్, మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, టిపిసిసి జాయింట్ కన్వీనర్ భట్టు రాంజీ నాయక్, బట్టు నాను, దేవేండ్ల రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు బోడ రాజేష్, గుగులోతు గోపి,బిఆర్ఎస్ నాయకులు దారావత్ ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు దారావత్ వీరన్న,కాంగ్రెస్ నాయకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్ ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించిన కట్టా కృష్ణార్జునరావు

**ఓటరు ఫారం తప్పనిసరిగా ఆన్‌లైన్ చేయించుకోవాలి**

**నిరక్ష్యం చేస్తే ఓటు కోల్పోయే ప్రమాదం ఉందని సూచన**

*వైరా టౌన్ జులై 11 (ప్రభాతవార్త)*



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు పెన్షనర్స్ భవన్‌లో శనివారం నిర్వహిస్తున్న సర్ (సర్) ఆన్‌లైన్ ప్రక్రియను బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు ఆన్‌లైన్ పూర్తయ్యాయో, ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో వివరాలు సేకరించారు.అనంతరం కట్టా కృష్ణార్జునరావు మాట్లాడుతూ, ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటర్ ఫారాన్ని నింపి ఆన్‌లైన్ చేయించుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ నమోదు చేయించుకోకపోతే ఓటు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు సర్ కార్యక్రమంలో ఆన్‌లైన్ అయిందా లేదా అనేది తప్పనిసరిగా నిర్ధారించుకోవాలని తెలిపారు. అలాగే వార్డులు, పంచాయతీలలో సర్ ఆన్‌లైన్ కార్యక్రమం పూర్తిస్థాయిలో జరుగుతుందా లేదా, ఓటర్ ఫారాలను ఏవైనా కారణాలతో పక్కన పెడుతున్నారా అనే అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చల్లా కృష్ణారావు, కార్యదర్శి మచర్ల జయశంకర్, సామినేని వెంకటేశ్వరరావు, పెద్దిరెడ్డి రామకృష్ణ, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

*నడిగూడెం, జూలై 11, ప్రభాతవార్త:*

జిల్లాలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీకి మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. టీచర్ పోస్టులను జిల్లా వ్యాప్తంగా భర్తీ చేస్తారు. సహాయకుల పోస్టులు మాత్రం గిరిజన తండాలలో భర్తీ చేయనున్నారు. ఈనెల 13 నుండి ఆన్లైన్ లో అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చు. ఈ నెల 24 వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించారు. జిల్లాలోని కోదాడ, హుజూర్నగర్, చివ్వెంలా, తుంగతుర్తి, సూర్యాపేట అర్బన్ ప్రాజెక్టుల పరిధిలో అధికారులు ఖాళీలు ప్రకటించారు. 67 టీచర్ పోస్టులు, 64 సహాయకుల పోస్టులను భర్తీ చేయనున్నారు. టీచర్ పోస్టులకు ఇంటర్మీడియట్ అర్హత ఉండాలి. సహాయక పోస్టులకు ఇంటర్మీడియట్ లేని పక్షంలో 10వ తరగతి చదివి ఉండాలి. దరఖాస్తులకు జనన ధ్రువపత్రం, పదవ తరగతి, ఇంటర్మీడియట్ మార్కుల మెమోలు, సదరం ధ్రువపత్రం (వ్యాంగులైతే) కులం, వితంతువు, అనాథ ఇతర ప్రత్యే క కేటగిరీలకు సంబంధించిన ధ్రువపత్రాలు దరఖాస్తు ఫారాలకు జత చే యా ల్సి ఉంటుంది. రోస్టర్ నిబంధనలు అనుసరించి ఎంపిక ప్రక్రియ పార దర్శకంగా ఆన్లైన్ ద్వారా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

*అనంతగిరి జులై 11 ప్రభాత వార్త:*

రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపేట వేస్తుందని వాయిలసింగారం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు అన్నారు.రైతు భరోసా నిధులు విడుదల సందర్భంగా మండల పరిధిలోని వాలసింగారం గ్రామంలో శనివారం సర్పంచ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.



## జాతీయ స్థాయిలో పెనుబల్లి మండల ఫోటోగ్రాఫర్‌కు డబుల్ ఎఫ్ఐపి గోల్డ్ మెడల్స్

పెనుబల్లి, జూలై 11, ప్రభాతవార్త:



పెనుబల్లి మండలానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ కొప్పుల గోపాలరావు జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో అరుదైన ఘనతను సాధించారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫోటోగ్రఫీ నిర్వహించిన పదవ ఎఫ్ఐపి నేషనల్ డిజిటల్ సర్క్యూట్ 2026 ఉమెన్ పవర్ మరియు సెకండ్ ఎఫ్ఎస్ఐపి



పవర్ నేషనల్ డిజిటల్ సర్క్యూట్ 2026 పోటీల్లో ఆయన చిత్రాలు విశేషంగా ఆకట్టుకొని, రెండు ప్రతిష్ఠాత్మక ఎఫ్ఐపి గోల్డ్ మెడల్ ను కైవసం చేసుకున్నారు. ఈ అరుదైన విజయంతో ఖమ్మం జిల్లా, తెలంగాణ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. ఫోటోగ్రఫీ రంగంలో నిరంతరం సృజనాత్మకతను ప్రదర్శిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో అనేక పురస్కారాలు అందుకుంటున్న కొప్పుల గోపాలరావు, ఈ విజయంతో మరోసారి తన ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు, ఫోటోగ్రాఫర్లు, కళాభిమానులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.




## ప్రమాదం అంచున బాల్యం..

**- సీతారామ పనుల్లో మగ్గుతున్న పసిమొగ్గలు..**

**- కమలాపురం వద్ద క్యాచ్ వాటర్ డ్రైన్ పనుల్లో బాల కార్మికులు**

ములకలపల్లి, జూలై 11 ప్రభాతవార్త :



కమలాపురం సమీపంలోని సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్ వద్ద జరుగుతున్న క్యాచ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనుల్లో బాల కార్మికులు పనిచేస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. స్థానికుల కథనం ప్రకారం, సుమారు 40 మంది వలస కూలీలతో పాటు పలువురు చిన్నారులు కూడా నిర్మాణ పనుల్లో పాల్గొంటున్నట్లు తెలుస్తోంది. భారీ యంత్రాలు, లోతైన గుంతలు, నిర్మాణ సామగ్రి మధ్య చిన్నారులు పనిచేస్తుండటంతో వారి భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. చదువుకోవాల్సిన వయసులో చిన్నారులు కూలీ పనుల్లో నిమగ్నం కావడం బాలల హక్కులకు విరుద్ధమని, ప్రమాదకర నిర్మాణ పనుల్లో వారిని నియమించడం చట్ట విరుద్ధమని బాలల హక్కుల పరిరక్షకులు పేర్కొంటున్నారు. ఇలాంటి పనుల్లో చిన్నారులు పాల్గొనకుండా చూడాల్సిన బాధ్యత గుత్తేదారులతో పాటు సంబంధిత అధికారులపైనా ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. జిల్లాలో బాల కార్మికులను గుర్తించి రక్షించేందుకు ఆపరేషన్ ముస్కాన్ పేరుతో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు ప్రకటిస్తున్న నేపథ్యంలో, కమలాపురం సమీపంలోని ఈ నిర్మాణ పనుల్లో బాల కార్మికులు పనిచేస్తున్నారనే ఆరోపణలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ ఘటనపై కార్మిక శాఖ, బాలల సంక్షేమ శాఖ, జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి వాస్తవాలను నిర్ధారించేలా విచారణ చేపట్టాలని, బాల కార్మికులు ఉన్నట్లు తేలితే వారిని పనుల నుంచి తప్పించి విద్య, రక్షణ కల్పించడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు, బాలల హక్కుల పరిరక్షకులు డిమాండ్ చేస్తున్నారు.



## తెలంగాణలో జనసేనను ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తీర్చిదిద్దుతాం

**- డాక్టర్ గడల శ్రీనివాసరావు**

**- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**- గ్రామ స్థాయి నుంచే జనసేన బలోపేతం**

**- సహజ సంపద ఉన్నా అభివృద్ధికి నోచుకోని ఉమ్మడి ఖమ్మం జిల్లా**

**- పాలకుల వైఫల్యంపై ఆవేదన**

**- యువత, రైతులు, మహిళలు, కార్మికుల ఆశయాలకు జనసేన అండగా నిలుస్తుంది**

**- గ్యారంటీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీసిన రాష్ట్ర నాయకులు**

ఖమ్మం అర్బన్ జూలై 11(ప్రభాతవార్త):

ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అద్దం పట్టే రాజకీయాలే నిజమైన ప్రజాస్వామ్యానికి బలమని, అలాంటి ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తెలంగాణలో జనసేన పార్టీని తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ ప్రారంభించినట్లు మాజీ హెల్త్ డైరెక్టర్, జనసేన రాష్ట్ర నాయకులు డాక్టర్ గడల శ్రీనివాసరావు తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమాలకు, ప్రజా పోరాటాలకు, సామాజిక చైతన్యానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా చిరునామాగా నిలిచిందన్నారు. గోదావరి జలాలు, సింగరేణి బొగ్గు గనులు, అటవీ సంపద, ఖనిజ వనరులు, సారవంతమైన వ్యవసాయ భూములు వంటి అపార సహజ సంపద ఉన్నప్పటికీ జిల్లా అభివృద్ధిలో వెనుకబడటం పాలకుల వైఫల్యానికి నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. సహజ వనరులు ప్రజల జీవితాలను సుసంపన్నం చేయాల్సిన సమయంలో నిరుద్యోగం, సాగునీటి సమస్యలు, రైతుల కష్టాలు, పారిశ్రామిక అభివృద్ధి లోపం, గిరిజన ప్రాంతాల నిర్లక్ష్యం ఇంకా కొనసాగుతుండటం బాధాకరమన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడకపోతే అభివృద్ధి అనే పదానికి అర్థమే ఉండదని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, యువతకు



ఉపాధి, రైతులకు భరోసా, మహిళలకు ఆర్థిక భద్రత వంటి హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, హామీల అమలుపై ప్రభుత్వం వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాలో గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగించే ప్రాజెక్టులు, సింగరేణి కార్మికుల సంక్షేమం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు గిట్టుబాటు ధర, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, నాణ్యమైన వైద్యం, విద్యా సదుపాయాల కోసం జనసేన నిరంతరం ప్రజల తరఫున పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. జనసేన పార్టీ కేవలం ఎన్నికల కోసం పనిచేసే రాజకీయ పార్టీ కాదని, ప్రజా సమస్యల పరిష్కారమే తమ రాజకీయ ధ్యేయమని పేర్కొన్నారు. ప్రతి మండలం, ప్రతి గ్రామంలో పార్టీ కమిటీలను బలోపేతం చేస్తూ యువత, మహిళలు, రైతులు, కార్మికులు, విద్యార్థులను జనసేనతో అనుసంధానం చేస్తామని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సహకార సంఘాల ఎన్నికలు, తదుపరి అన్ని ప్రజాప్రతినిధుల ఎన్నికల్లో పార్టీ సమర్థవంతంగా పోటీ చేస్తుందని వెల్లడించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలను ప్రజలు చూసిన నేపథ్యంలో నిజాయితీ, పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన రాజకీయాలకు ప్రజలు అవకాశం కల్పించే సమయం ఆసన్నమైందన్నారు. రేపు కొత్తగూడెంలో నిర్వహించనున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా ఉద్యమాలపై రాష్ట్ర నాయకత్వం దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. ఈ సమావేశం జిల్లాలో జనసేనను మరింత బలోపేతం చేసే కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఖమ్మం అసెంబ్లీ ఇన్‌చార్జి మిరియాల రామకృష్ణతో పాటు తుడుం ఉత్తమ్ రాజ్, భానోత్ దేవేందర్, సప్పు శ్రవంత్ కన్నా, జగన్ మోహన్, తుమలపూడి గంగాధర్, శివరాత్రి రమణ కుమార్, కొమ్ము ఆచూత్, మైలవరపు మణికంఠ, శీలం వంశీ, డేవిడ్ రాజు, కట్ట రామకృష్ణ, పిట్టల కళ్యాణ్, కొప్పుల నిర్మల, విజయలక్ష్మి, పూలరావు, అనుముల నరేష్, బాలరాజు, ఉపేందర్, రాకేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా చిల్డ్రన్స్ పార్లమెంట్ వార్షిక దినోత్సవం..

**- గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి బాలల కృషి అభినందనీయం**

ములకలపల్లి, జూలై 11 (ప్రభాతవార్త):

ములకలపల్లి మండలంలోని గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్లమెంట్ సభ్యుల వార్షిక దినోత్సవ సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పొగలపల్లి, తిమ్మంపేట, చౌటిగూడెం, కంపగూడెం, ములకలపల్లి, మాదారం, జగన్నాధపురం, మొగరాలగుప్ప, మోటుగూడెం, గొల్లగూడెం గ్రామాలకు చెందిన చిల్డ్రన్స్ పార్లమెంట్ ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలల మంత్రులు మాట్లాడుతూ గ్రామాల్లో పర్యటించి స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం గ్రామసభల్లో పాల్గొని అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేశామని తెలిపారు. సమస్యల పరిష్కారంలో సహకరించిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ములకలపల్లి సర్పంచ్ చంద్రలేఖ, పొగలపల్లి సర్పంచ్ రవి, మొగరాలగుప్ప సర్పంచ్ ఆదిలక్ష్మి, మాదారం సర్పంచ్ సుజాత మాట్లాడుతూ చిన్నతనం నుంచే పిల్లల్లో సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం అభినందనీయమన్నారు. గ్రామ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చిల్డ్రన్స్ పార్లమెంట్ సభ్యులు చేస్తున్న కృషిని కొనియాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని సూచించారు. అలాగే పాఠశాలల్లో నిర్వహించే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లకు తల్లిదండ్రులు తప్పకుండా హాజరయ్యేలా పిల్లలు చొరవ చూపాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యతో పాటు



సామాజిక స్పృహ, నాయకత్వ లక్షణాలను పెంపొందించే చిల్డ్రన్స్ పార్లమెంట్ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న చిల్డ్రన్స్ పార్లమెంట్ ప్రతినిధులను అతిథులు అభినందించారు. కార్యక్రమంలో తిమ్మంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, గుడ్ షెఫర్డ్ సంస్థ ప్రతినిధులు సిస్టర్స్ ఉదయ, రీమా, వివిధ గ్రామాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, చిల్డ్రన్స్ పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు పోషకాహారం అవసరం: కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి

సుజాతనగర్ జూలై 11 ప్రభాతవార్త:
భవిష్యత్తు తరాలు ఆరోగ్యంగా ఎదగాలంటే గర్భిణీలు, బాలింతలు మరియు చిన్న పిల్లలకు సమతుల్య పోషకాహారం అందించడం ఎంతో కీలకమని కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి అన్నారు. డివిజన్ పరిధిలోని సుంధరయ్య నగర్లో గల సుజాతనగర్4 అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో లబ్ధిదారులకు అందుతున్న సేవలపై ఆమె సిబ్బందితో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికీ సక్రమంగా చేరవేయాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల శారీరక ఎదుగుదలను పరిశీలించేందుకు వారి బరువు, ఎత్తులను స్వయంగా తనిఖీ చేసి, వాటిని రికార్డులలో నమోదు చేయించారు. పిల్లల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం కార్పొరేటర్ చేతుల మీదుగా గర్భిణీలకు, బాలింతలకు మరియు చిన్న పిల్లలకు గుడ్లు, పౌష్టికాహారమైన బాలామృతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త కళావతి, వీఓ మెంబర్ ఈశ్వరమ్మతో



పాటు స్థానిక మహిళలు, పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి ఎస్కేటీ గ్రూప్స్ కుర్చీలు అందజేత

కొత్తగూడెం టౌన్, జూలై 11 ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి ఎస్కేటీ గ్రూప్స్ ఆధ్వర్యంలో దోసపాటి వెంకటేశ్వరరావు, బ్రదర్స్ దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కుర్చీలను అందజేశారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ విరాళాన్ని అందించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్కేటీ గ్రూప్స్ ప్రతినిధులు దోసపాటి పిచ్చేశ్వరరావు, దోసపాటి క్రాంతి, కొత్తగూడెం సబ్‌రిజిస్ట్రార్ నూతలపాటి అప్పారావు, కార్యాలయ సిబ్బంది, ఎస్కేటీ గ్రూప్స్ స్టాఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్‌రిజిస్ట్రార్ నూతలపాటి అప్పారావు మాట్లాడుతూ… ప్రజా సేవా కార్యక్రమాల్లో భాగంగా కార్యాలయానికి అవసరమైన కుర్చీలను అందించిన ఎస్కేటీ గ్రూప్స్, చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు



సైతం ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారం

### - నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి: జీఎం షాలేంరాజు

రుద్రంపూర్, జూలై 11 ప్రభాతవార్త:




చుంచుపల్లి మండలం రుద్రంపూర్‌లోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్లో 2026-27 విద్యా సంవత్సరానికి విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిథిగా, టూ టౌన్ ఎస్ఐ కె. రాజశేఖర్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. ఎస్ఐ కె. రాజశేఖర్ మాట్లాడుతూ సేవాభావం, నైతిక విలువలతో సమాజానికి ఆదర్శ నాయకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం స్కూల్ ప్యూపిల్ లీడర్లు, క్లబ్ ప్రతినిధులు, హౌస్ కెప్టెన్లతో అతిథులు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## బ్యాంకుల ద్వారా రైతు భరోసా పైకం రైతులకి ఇవ్వాలి...

### - రైతుల అప్పు కింద జమ చేసుకోవద్దు
### - డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

పాల్వంచ టౌన్, జూలై 11 ప్రభాతవార్త:
కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రైతు ఖాతాల్లోకి జమ చేస్తున్న రైతు భరోసా పైకాన్ని రైతులకు అందజేయాలని డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సహకార సంఘం అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని మల్లారం గ్రామ మహిళా రైతుల స్వయం సహాయక గ్రూపుల్లోని ఖాతాల్లోకి రైతు భరోసా పైకం వేశారు. అట్టి రైతు భరోసా పైకాన్ని బ్యాంకర్లు రైతుల అప్పు క్రింద జమ చేసుకొని రైతులకు పైకం ఇవ్వడం లేదు. ఈ విషయాన్ని రైతులు కొత్వాల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కొత్వాల వెంటనే ఎస్.బి.ఐ కిన్నెరసాని శాఖ మేనేజర్ వెంకటరెడ్డిని కలిసి బ్యాంకు సిబ్బందితో మాట్లాడి మహిళా రైతులకు రైతు భరోసా పైకాన్ని ఇప్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ… కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పథకం క్రింద ఒక ఎకరానికి 12 వేల రూపాయలు పెట్టుబడి సాయం కింద అందజేస్తున్నదని బ్యాంకర్లు వాటిని తమ బ్యాంక్ అప్పుల క్రింద జమ చేసుకోవడం సరికాదన్నారు. మహిళా సంఘాలు తీసుకున్న రైతు భరోసా పైకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. రైతు భరోసా



పైకాన్ని బ్యాంకులు ఇవ్వకపోవడంతో మహిళా రైతులు ఆందోళన చెంది విషయాన్ని సొసైటీ చైర్మన్ కొత్వాల దృష్టికి తీసుకుపోగా ఆయన వెంటనే స్పందించి బ్యాంకర్లతో మాట్లాడి రైతు భరోసా పైకాన్ని ఇప్పించటంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. సమస్యను దృష్టికి తీసుకెళ్లగానే స్పందించిన కొత్వాల చొరవ పట్ల మహిళా రైతులు హర్షం వ్యక్తం చేశారు కొత్వాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండలం పరిధిలోని మల్లారం గ్రామ మహిళా రైతులు, పాల్వంచ సొసైటీ డైరెక్టర్ బుడగం రామ్మోహన్ రావు, కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, వై. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గ్యాసిఫికేషన్‌లోకి సింగరేణి అడుగులు

### - భూగర్భ బొగ్గు గ్యాసిఫికేషన్ పైలట్ ప్రాజెక్టుకు సన్నాహాలు

కొత్తగూడెం, జూలై 11 ప్రభాతవార్త:
సింగరేణిని బహుముఖంగా విస్తరింపవాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బొగ్గు గ్యాసిఫికేషన్ రంగంలోకి ప్రవేశించే అవకాశాలను సింగరేణి సమగ్రంగా పరిశీలిస్తోందని సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి తెలిపారు. శుక్రవారం సాయంత్రం సింగరేణి భవన్‌లో పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ పరిధిలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ నాగులపల్లి శ్రీకాంత్ తో జరిగిన సమావేశంలో కోల్ గ్యాసిఫికేషన్‌పై సింగరేణి చేపడుతున్న చర్యలను సీఎండీ వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ… సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలో రోజుకు 400 టన్నుల సామర్థ్యంతో అమ్మోనియం నైట్రేట్ మెల్ట్ ప్లాంట్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్ అధ్యయనం నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టు పెట్టుబడిపై రాబడి ఆశాజనకంగా లేదని, మరింత మెరుగుపరచేందుకు ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడం, కేంద్ర ప్రభుత్వ వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ వినియోగం, స్వదేశీ సాంకేతికత వంటి ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఇదే విషయంపై తాల్చేర్, ఎన్‌సీఎల్-బీహెచ్ఈఎల్, జేఎస్పీఎల్ తదితర కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులను అధ్యయనం చేయడానికి ఈ నెలలో సింగరేణి అధికారుల




బృందం పర్యటించనున్నట్లు తెలిపారు. అలాగే భీమారం, చెన్నూరు సౌత్, నైనీ ప్రాంతాల్లో సర్ఫేస్ కోల్ గ్యాసిఫికేషన్ అవకాశాలపై సాంకేతికఆర్థిక విశ్లేషణ కొనసాగుతోందన్నారు. భూగర్భ బొగ్గు గ్యాసిఫికేషన్ విషయంలో కూడా బెల్లంపల్లి, రామగుండం ప్రాంతాల్లోని లోతైన బొగ్గు నిల్వల్లో ఐదు బ్లాక్‌లను గుర్తించినట్లు తెలిపారు. తొలి పైలట్ ప్రాజెక్టును బెల్లంపల్లి డిప్‌సైడ్ బ్లాక్లో చేపట్టేందుకు డ్రిల్లింగ్ ఏర్పాట్లు జరుగుతున్నాయని, సీఎంపీఎఫ్ఆర్ శాస్త్రవేత్తల సాంకేతిక మార్గదర్శకత్వంలో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), గౌతమ్ పోట్రు (పర్సనల్ ఫైనాన్స్), ఈడీ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జీఎం (కోఆర్డినేషన్ మార్కెటింగ్) టి. శ్రీనివాస్, జీఎం(పీపీ) జి.దేవేందర్, జీఎం(బిజినెస్ డెవలప్‌మెంట్) రాందాస్, జీఎం(ఆర్ అండ్ డీ) వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉచిత వైద్య శిబిరం

రుద్రంపూర్, జూలై 11 ప్రభాతవార్త:




సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో వీకే సీఎం ప్రాజెక్టు ప్రభావిత, పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా తిప్పనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు గ్రామ ప్రజలకు రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) వంటి వ్యాధులకు పరీక్షలు చేసి , అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీకేసీఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవీ నరసింహారావు, హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి, తిప్పనపల్లి పంచాయితీ సర్పంచ్ రామారావు, వెల్ఫేర్ ఆఫీసర్ విక్టర్ , ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ ఎం.ఆర్.కె ప్రసాద్, ఇతర వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పేదోడి గుండెచప్పుడు... కోరం కనకన్న

- రెండున్నర ఏళ్ల ప్రజాపాలనలో గిరిజనాభివృద్ధి లక్ష్యంగా అడుగులు
- అన్నా అంటే నేనున్నా అంటూ చేయి చేయి కలుపుతూ ముందడుగు
- నియోజకవర్గ అభివృద్ధికి రూ 750 కోట్ల నిధులు
- ఇల్లెందుకు ప్రతిష్టాత్మకమైన రూ 200 కోట్ల ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు
- నియోజకవర్గంలో నర్సింగ్ కాలేజ్ ఏర్పాటుకు ప్రయత్నాలు
- ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేదింటికి చేరేలా ప్రత్యేక చర్యలు
- ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి సొంతింటి కల సాకారం
- కనకన్న చతురతతో సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో 100 సక్సెస్
- పార్టీ క్యాడర్లో ఉత్సాహం నింపుతూ బలోపేతానికి నిరంతర కృషి
- రెండున్నర ఏళ్ల ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమం, రాజకీయ చతురతతో ప్రత్యేక ముద్ర
- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పై స్పెషల్ స్టోరీ



**ఇల్లందు, జూలై 11, ప్రభాతవార్త:**
ఇల్లందు నియోజకవర్గ రాజకీయాల్లో కోరం కనకయ్య పేరు ఇప్పుడు కేవలం ఎమ్మెల్యేగా మాత్రమే కాదు.. ప్రజల మధ్య ఉండే నాయకుడిగా వినిపిస్తోంది. గిరిజన ప్రాంతాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని అడుగులు వేస్తూ, పేద ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన ప్రత్యేక శైలిని ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా నిరంతరం అధికార యంత్రాంగంతో సమన్వయం చేస్తూ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నారు. రెండున్నర ఏళ్ల కాలంలో అభివృద్ధి, సంక్షేమం, విద్య, గిరిజన ప్రాంతాల పురోగతి, రాజకీయ సమన్వయం వంటి అంశాల్లో కోరం కనకయ్య తనదైన ముద్ర వేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేయడం, భారీ నిధులు సాధించడం, విద్యా రంగానికి ప్రాధాన్యం ఇవ్వడం, పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకోవడం వంటి అంశాలు ఆయన రాజకీయ ప్రయాణానికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తున్నాయని వారు అభిప్రాయపడుతున్నారు. ఇల్లందు అభివృద్ధే ధ్యేయంగా మరిన్ని ప్రాజెక్టులను సాధించేందుకు ఆయన ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పార్టీ నాయకులు చెబుతున్నారు.

## - రెండున్నర ఏళ్ల ప్రజాపాలనలో గిరిజనాభివృద్ధి లక్ష్యంగా అడుగులు

గిరిజనులు అధికంగా నివసించే ఇల్లందు నియోజకవర్గంలో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, సాగునీటి వసతులు, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. గిరిజన తండాలకు రోడ్లు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు, విద్యుత్ సదుపాయాలు, తాగునీటి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టి అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రతి గ్రామానికి అభివృద్ధి చేరాలనే లక్ష్యంతో అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ పనుల వేగాన్ని పెంచుతున్నారు.



## - అన్నా అంటే నేనున్నా... చేయి చేయి కలుపుతూ ముందడుగు

కోరం కనకయ్య ప్రత్యేకత ప్రజలతో మమేకం కావడమేనని ఆయన అనుచరులు చెబుతున్నారు. నియోజకవర్గ ప్రజల్లో ఎవరికైనా సమస్య వస్తే స్పందించే నాయకుడిగా గుర్తింపు పొందారు. గ్రామాల్లో పర్యటిస్తూ నేరుగా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం, అవసరమైతే సంబంధిత అధికారులతో ఫోన్‌లోనే మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ఆయన పని తీరుగా మారింది. అందుకే ప్రజలు ఆయనను "కనకన్న" అని ఆప్యాయంగా పిలుచుకుంటున్నారు.

## - నియోజకవర్గ అభివృద్ధికి రూ.750 కోట్ల నిధులు

ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుంచి ఆర్ అండ్ బీ నుంచి రూ.180 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ నుంచి రూ.250 కోట్లు, ఐ టి డి ఏ నుంచి రూ.50 కోట్లు, వంద పడకల వైద్యశాలకు రూ. 38 కోట్లు, ఏ టి సి



(అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్) రూ.150 కోట్లను మంజూరు చేయించి రహదారులు, భవనాలు, విద్యాసంస్థలు, తాగునీటి పథకాలు, గ్రామీణ అభివృద్ధి, సాగునీటి వసతులు, మౌలిక సదుపాయాల కోసం వందల కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చినట్లు కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి. ఈ నిధులతో అనేక గ్రామాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతుండగా, మరికొన్ని పనులు పూర్తి దశకు చేరుకున్నాయి. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరిన్ని నిధులు సాధించేందుకు కూడా కృషి కొనసాగుతోందని పార్టీ నాయకులు చెబుతున్నారు.

## - ఇల్లెందుకు ప్రతిష్టాత్మకమైన రూ.200 కోట్ల ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు

ఇల్లందు విద్యారంగంలో మైలురాయిగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేసింది. ఈ విద్యాసంస్థ ద్వారా గిరిజన, గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందే అవకాశం కలుగుతుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు ముందుకు సాగుతోంది. అంతేకాకుండా త్వరలో ఇల్లందుకు నర్సింగ్ కాలేజీ సైతం మంజూరు చేయించి పనిలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఉండటం ఇల్లందు నియోజకవర్గ పరిసర ప్రాంత విద్యార్థులకు శుభ పరిణామం అనే చెప్పొచ్చు.

## - ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు పేదింటికి చేరేలా ప్రత్యేక చర్యలు

రేషన్ కార్డులు, రైతు సంక్షేమం, మహిళా సంక్షేమం, వృద్ధాప్య పెన్షన్లు, ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, ఇతర సంక్షేమ పథకాల అమలులో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రతి గ్రామంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా సమీక్షలు నిర్వహిస్తూ సంక్షేమ పథకాల అమలును పర్యవేక్షిస్తున్నారు.

## - ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి సొంతింటి కల సాకారం

సొంతిల్లు లేని పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా శాశ్వత గృహాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటిస్తూ అర్హులందరికీ ఇళ్ల అందించేందుకు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని స్థానిక నాయకులు చెబుతున్నారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు ఈ పథకం ఆశాకిరణంగా మారిందని అంటున్నారు.

## - కనకన్న చతురతతో సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో 100 సక్సెస్

రాజకీయ వ్యూహాల్లోనూ కోరం కనకయ్య తనదైన ముద్ర వేశారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక ఎన్నికల్లో సమన్వయంతో ముందుకు సాగారు. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయానికి ఆయన వ్యూహాత్మకంగా పనిచేశారని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ విజయాల బాటలో నడిపించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొంటున్నారు.

## - పార్టీ క్యాడర్లో ఉత్సాహం నింపుతూ బలోపేతానికి నిరంతర కృషి

పార్టీ కార్యకర్తలే బలమనే నమ్మకంతో ప్రతి మండలం, ప్రతి గ్రామంలో కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తూ క్యాడర్‌కు దిశానిర్దేశం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీ బలోపేతానికి యువతను ప్రోత్సహించడం, గ్రామస్థాయి నాయకత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా పార్టీకి కొత్త ఊపు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు.

# సర్వజ్ఞలో ఘనంగా పాఠశాల ఎన్నికలు






**ఖమ్మం విద్యా విభాగం జూలై 11, ప్రభాతవార్త:**
ఖమ్మం పట్టణంలోని వీడిఓస్ కాలనీ సర్వజ్ఞ పాఠశాలలో పాఠశాల ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థులలో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఉద్దేశంతో నిర్వహించిన పాఠశాల విద్యార్థి సంఘం ఎన్నికలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, డైరెక్టర్ నీలిమ ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడం ఎంతో అవసరమని, ఓటు హక్కు ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయడానికే ఈ ఎన్నికలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అ ప్పాయి గూడెం పంచాయితీలో పూర్తయిన బోరు మరమ్మత్తులు

**కారేపల్లి జులై 11 ప్రభాతవార్త :** సింగరేణి మండలం, అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని అప్పాయిగూడెం, తులిస్య తండా, భిక్య తండా గ్రామాలలో శనివారం గ్రామపంచాయతీ సర్పంచ్ దండు ప్రవీణ్ పర్యవేక్షణలో హ్యాండ్ పంపులకు ఫ్లస్సింగ్ నిర్వహించి, పూర్తిస్థాయిలో మరమ్మతులు పూర్తి చేశారు. దీర్ఘకాలంగా నెలకొన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఈ పనులు విజయవంతంగా పూర్తి చేయబడినాయి. దీంతో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చి, చాలా కాలంగా ఉన్న మంచినీటి సమస్యకు పరిష్కారం లభించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ దండు ప్రవీణ్, ఉప సర్పంచ్ ఎట్టి సంధ్య రాణి, వార్డ్ సభ్యులు జార్పుల శాలి, వాంకుడోత్ రమేష్, అజ్మీరా మమత, మాలోత్ విజయ, బోర్ మెకానిక్ మోహన్ రావు, పంచాయతీ సిబ్బంది, , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**అశ్వాపురం,ప్రభాతవార్త, జులై 11;**

అశ్వాపురం మండలం లో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామపంచాయితీ లలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. తొలుత చింత్రియాల కాలనీ లో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ గ్రామపంచాయితీ భవనానికి నిధులు మంజూరు చేసి అధికారులతో మాట్లాడి పనులు పూర్తి చేయించడం జరిగిందని తెలిపారు.పంచాయతీ కార్యాలయానికి ప్రహరీ గోడ నిర్మాణానికి కూడా త్వరలో నిధులు మంజూరు ఇప్పిస్తానని, అధికారులను ఎస్టిమేట్ వేయమని ఆదేశించారు.అనంతరం అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తతతో ఉండాలని సిబ్బందిని హెచ్చరించారు.రామచంద్రాపురం లో సర్పంచ్ బూరెడ్డి స్వాతి ఏర్పాటు చేసిన సీసీ కెమరా లను ప్రారంభించారు. రామచంద్రాపురం,



వెంకటాపురం గ్రామాలలో మూడు హ్యాండ్ బోర్లు ప్రారంభించారు. అక్కడ స్థానిక సమస్యల గురించి స్థానికులు ఎమ్మెల్యే కు విన్నవించగా త్వరలోనే సమస్యల పరిష్కారం గురించి తప్పకుండా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు పలు సమస్యలపై వినతులు స్వీకరించారు.ఇదే సందర్భంలో వెంకటాపురం లోని మండల ప్రజా పరిషత్ పాఠశాల నందు వసతులను,పిల్లలకు పెట్టే మధ్యాహ్నభోజనం నాణ్యతను పరిశీలించారు.అనంతరం గొందిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీవో ముత్యాలరావు,పంచాయతీ రాజ్ ఎఈ చక్రధరా చారి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒరుగంటి రమేష్ బాబు,సీనియర్ నాయకులు గాదె



కేశవరెడ్డి,ఊసా అనిల్ కుమార్ బూరెడ్డి వెంకటరెడ్డి సర్పంచ్ లు మచ్చా నరసింహారావు,బూరెడ్డి స్వాతి,యేనిక ఉషారాణి,సప్కా పిచ్చయ్య,యెట్టి నరేష్,కుంజా జాను,మడకం మూలమ్మ,కోండ్రు అంజమ్మ,తాటి వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ లు హర్షా నాయక్, శీలం సంజీవ రెడ్డి,ఎస్కె రసూల్ భీ, కారం మల్లేష్,నాయకులు ఆవుల రవి, ఎండి షరీఫుద్దీన్,కొడాలి మోహన్ రావు,మొగిల్లా వీరారెడ్డి, తూము వీరరాఘవులు,పాయం భద్రమ్మ,కాకా రాములు,తెల్లం వీరభద్రం,బచ్చు వెంకటరమణ, రావులపల్లి నరసింహారావు,చుంచు ఏకాంబరం,తోకల వీరయ్య , కాసబోయిన వీరయ్య,సామకూరి వెంకన్న,మానాది వెంకన్న,చెంచల రాము,వల్లెపోగు బాబు,ఎస్కె అంకుశావళి, మడకం భద్రయ్య,వేముల విజయ్ తదితరులు పాల్గొన్నారు




# తుమ్మలచెరువు వద్ద వర్షాల కోసం ఆయకట్టు రైతుల ప్రత్యేక పూజలు



**అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 11:**

అశ్వాపురం మండలంలోని కాకతీయుల కాలంలో నిర్మించబడి ప్రసిద్ధిగాంచిన చారిత్రక తుమ్మలచెరువు వద్ద మొండికుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య ఆధ్వర్యంలో శనివారం మొండికుంట గ్రామ పంచాయతీ లోని తుమ్మలచెరువు ఆయకట్టు రైతులు మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ ఆంజనేయస్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి నూతన వస్త్రాలు సమర్పించారు.గ్రామ రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి పులిహోరను నైవేద్యంగా సమర్పించి, గ్రామాభివృద్ధితో పాటు వ్యవసాయానికి అనుకూలంగా సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రార్థించారు. పురోహితుల వేదమంత్రాలతో,భజనలు,గోవింద నామస్మరణలతో తుమ్మలచెరువు పరిసరాలు భక్తి పారవశ్యంతో మార్మోగాయి.పూజల అనంతరం భక్తులకు పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ చలమల్ల శివారెడ్డి,గ్రామ పెద్దలు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలి:పాయం

**మణుగూరు, ప్రభాతవార్త :జూలై 11:**

వర్షాకాలంలో ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధుల బారిన పడకుండా వైద్య శాఖ ముందస్తు చర్యలు చేపట్టాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గ వైద్యులు, సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి, జ్వర బాధితులకు తక్షణమే వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించాలన్నారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి పరిసరాల పరిశుభ్రత, తాగునీటి శుద్ధత, దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్షా కిట్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని, ప్రజలకు



ఇబ్బందులు కలగకుండా వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభోత్సవం

**అధికారుల అత్యుత్సాహమే. అధికారులు పక్షపాత ధోరణి విడనాడాలి.**

**అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 11:**

చింతిర్యాల కాలనీ నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభోత్సవం చేయటం అధికారుల అత్యుత్సాహమే నని,గ్రామ పంచాయతీ సర్పంచ్ కోర్సా అలివేలు, ఉపసర్పంచ్ వెన్న అశోక్ కుమార్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సర్పంచ్ ఆరోగ్యం బాగాలేదు కార్యక్రమం రద్దు చేసి మరొక రోజు నిర్వహించమని చెప్పినా వినకుండా వారి పంతం నెగ్గించుకున్నారన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేకు అడుగులకు మడుగులు ఒత్తుతూ పనిచేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని,గ్రామపంచాయతీ నిధులతో అభివృద్ధి పనులు చేస్తామని ఎన్నోసార్లు మొర పెట్టుకున్నా స్పందించని అధికారులు ఒక పూట





ముందు10 వ తారీఖు సాయంత్రం నాలుగు గంటలకు హడావుడిగా కార్యక్రమం ఉంటుందని చెప్పటం ఏంటని మండిపడ్డారు.అయినా 2023 వ సంవత్సరంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి అప్పటి ఎమ్మెల్యే రేగా కాంతారావు సహకారంతో 20 లక్షలు తో మంజూరి అయినటువంటి పంచాయతీ భవనం అప్పటి పాలకవర్గం భూమి పూజ చేసి శంకుస్థాపన చేస్తే రెండు సంవత్సరాలు నత్త నడకన నడుస్తున్న క్రమంలో నూతనంగా ఎన్నికైన కాంట్రాక్టర్ మీద ఒత్తిడి తెచ్చి పని తొందరగా పూర్తి చేయించిన సందర్భంలో ఈ ప్రక్కకు ఎఈ, డిఈ లు సంబంధిత అధికారులు ఈ నిర్మాణం వైపు చూసిన దాఖలాలు ఈ రోజు గ్రామ పంచాయతీ ప్రథమ పౌరురాలు లేకుండా స్థానిక ఎమ్మెల్యే ప్రోగ్రాం పెట్టి పక్క పంచాయతీ సర్పంచ్ తో వార్డు మెంబర్లతో కొబ్బరికాయలు కొట్టించి ప్రారంభోత్సవాలు చేయడం సరికాదన్నారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదు అధికారులు అందరిని సమానంగా చూడాలని, మండలంలో ఉన్న 24 పంచాయతీలను సమానంగా చూసి నిధులు విడుదల చేయాలని,లేని పక్షంలో ప్రతిపక్ష సర్పంచులు ఉప సర్పంచ్లతో భారీ ఎత్తున ఆందోళనను నిర్వహిస్తామన్నారు.ఈ ప్రారంభోత్సవ ఘటనపై జిల్లా కలెక్టర్ కు,మహిళా కమీషన్ కు ఫిర్యాదు చేస్తామని, న్యాయం జరిగేంత వరకు చట్టసభల్లో కూడా పోరాడటానికి వెనుకడుగు వేయబోమన్నారు.

# మణుగూరులో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 11:**



మణుగూరు మండల పరిధిలోని అశోక్ నగర్ టెలిఫోన్ ఎక్స్చేంజ్ సమీపంలో గల ముత్యాలమ్మ గుడి వద్ద శనివారం రూ.10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు, నాణ్యమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మణుగూరు పట్టణంలోని ప్రతి కాలనీ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ సీసీ రోడ్డు ద్వారా స్థానిక ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల, టౌన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గుమస్తాల సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే పాయంకు ఘనంగా సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 11:**



రాష్ట్ర శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్‌గా నియమితులైన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును ప్రభుత్వ అస్పత్రి వైద్యులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది కలిసి ఎమ్మెల్యే పాయం కుశాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణి అధికారుల నిరాహార దీక్షలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 11:**

సింగరేణిలో వెంటనే వేతన సవరణ చేపట్టాలని, కోల్ ఇండియాతో సమానంగా పెండింగ్ పి.ఆర్.పి ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం ముందు శనివారం నాటికి అధికారుల రిలే నిరాహార దీక్షలు 13వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో అధికారులు భూక్య రామదాసు, జె. పవన్ కుమార్, ఎ. మధు, ఎస్.వి. గోపాల రెడ్డి, ఎస్. దినేష్ రెడ్డి, రామన్ వి. పాఠక్, జె. ఆనంద్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారుల సంఘం (సిఎంఓఏఐ) ప్రధాన కార్యదర్శి వి. మదన్ నాయక్ మాట్లాడుతూ, సింగరేణి ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న అధికారుల పట్ల యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు రమేష్, సీతారాంబాబు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ నాగన్న ఆశయ సాధనకు ఉద్యమాలే నిజమైన నివాళి

**ఇల్లెందు అర్బన్, జూలై 11, ప్రభాతవార్త:**
ప్రజా సాంస్కృతిక ఉద్యమానికి జీవితాన్ని అంకితం చేసిన అరుణోదయ సాంస్కృతిక సేనాని, వ్యవస్థాపక నాయకుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, ఏఐకేఎంఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏనుగు చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఇల్లెందు కళాశీబస్తీలోని కన్యకాపరమేశ్వరి సత్రంలో నిర్వహించిన కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభలో వారు మాట్లాడారు. నాగన్న భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన పాటలు, ఆశయాలు, ప్రజల కోసం సాగించిన పోరాట స్ఫూర్తి ప్రజా ఉద్యమాలకు ఎల్లప్పుడూ దిక్సూచిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజా సాంస్కృతిక ఉద్యమానికి తన జీవితాన్నే అంకితం చేసిన విప్లవ గాయకుడు నాగన్నకు ఆశయ సాధనే నిజమైన నివాళి అని వారు అన్నారు. విలాసవంతమైన జీవితానికి అవకాశాలు ఉన్నప్పటికీ వాటన్నింటినీ వదిలి పేద ప్రజల



పక్షాన నిలిచిన మహోన్నత వ్యక్తిగా నాగన్నను కొనియాడారు. ప్రభుత్వం ఉద్యోగం ఇస్తామని ఆహ్వానించినా ప్రజల మధ్యే ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడాలనే సంకల్పంతో ఆ అవకాశాన్ని తిరస్కరించారని గుర్తు చేశారు. రైతులు, కూలీలు, అణగారిన వర్గాల సమస్యలను తన పాటల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం రగిలించిన సాంస్కృతిక యోధుడిగా నాగన్న చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ పేద ప్రజల హక్కుల సాధన కోసం ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సభకు ముందు ఇల్లెందు న్యూడెమోక్రసీ కార్యాలయం నుంచి మెయిన్ బజార్, పాత బస్టాండ్, జగదంబ సెంటర్, ఆమ్ బజార్ మీదుగా సభా ప్రాంగణం వరకు నాగన్నకు జోహార్లు అర్పిస్తూ ప్రదర్శన నిర్వహించారు. సభ



ప్రారంభంలో నాగన్న స్మారకార్థం రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు బొగ్గారపు వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సభలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, మండల కార్యదర్శి యదల్లపల్లి సత్యం, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జె. సీతారామయ్య, అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగంటి చిరంజీవి, రాష్ట్ర నాయకులు జోగా కాంతారావు, పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు మోకాళ్ల సుగుణతో పాటు వివిధ ప్రజా, రైతు, కార్మిక, గిరిజన, మహిళా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి టీయూసీఐ మద్దతు

**ఇల్లందు అర్బన్,, జూలై 11, ప్రభాతవార్త:**
కోల్ మైన్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 13 రోజులుగా కొనసాగుతున్న విధుల బహిష్కరణ, రిలే నిరాహార దీక్షలకు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) శనివారం సంఘీభావం ప్రకటించింది. ఇల్లందు జీఎం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని టీయూసీఐ నాయకులు సందర్శించి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, నాయకులు పాయం వెంకన్న, బానోత్ రాంసింగ్ మాట్లాడుతూ, సింగరేణి అధికారులు తమ విధులను పక్కనపెట్టి ఆందోళనకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడడం పాలకుల వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ఉత్పత్తి, భద్రత వంటి కీలక బాధ్యతలు నిర్వర్తించాల్సిన అధికారులను నిరసన బాట పట్టించే పరిస్థితులు దురదృష్టకరమని పేర్కొన్నారు. సింగరేణి



సంస్థను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని, బొగ్గు గనుల వేలంపాటలు, సంస్థ భవిష్యత్తుపై తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ఉద్యోగులు, అధికారులు ఆందోళన చెందుతున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికులు కీలక పాత్ర పోషించిన విషయాన్ని గుర్తు చేస్తూ, వారి సేవలకు తగిన గౌరవం, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అధికారుల న్యాయమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకు వారి ఉద్యమానికి టీయూసీఐ పూర్తి మద్దతుగా ఉంటుందని ప్రకటించారు. అనంతరం ఆ రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న అధికారులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ నాయకులు షేక్ యాకుబ్ షావలి, పాయం వెంకన్న, బానోత్ రాంసింగ్, వేముల గురునాథంతో పాటు సింగరేణి వివిధ విభాగాల అధికారులు, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు భూక్య రాజేష్, మహేష్, గుమ్మడి శివ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే సంపద మారకద్రవ్యాలు కాదు : జీవిఆర్

**ఖమ్మం అర్బన్ జూలై 11 (ప్రభాత వార్త)**
నేటి సమాజంలో మన జీవనశైలి ప్రకారం మనం ఆరోగ్యంగా ఉండడమే సంపదని మాదక ద్రవ్యాల వలన ఆరోగ్యానికి హానికరమని యువత అలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మన దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. శనివారం నగరంలో 8వ డివిజన్ గోపాలపురం నందు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఖమ్మం జిల్లా వర్కింగ్ కమిటీ మెంబర్ చావ ప్రణీత్, ఖమ్మం టౌన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ హరిచరణ్, టౌన్ సెక్రటరీ దీకొండ కార్తీక్ గార్ల ఆధ్వర్యంలో విద్యార్థులు, యువతలో డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత శ్రీ గోంగూర వెంకటేశ్వర్లు (జి.వి) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేసే మహమ్మారి అని పేర్కొన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, విద్య, క్రీడలు మరియు సమాజ సేవ వైపు అడుగులు వేయాలని సూచించారు. డ్రగ్స్ కు నో చెప్పి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, కుటుంబసభ్యులు. ఉపాధ్యా



యులు, సమాజం కలిసి యువతను సరైన మార్గంలో నడిపించాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, సమాజంలో డ్రగ్స్ రహిత వాతావరణం ఏర్పడేలా అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ రక్ష హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

## స్వరాజ్యం చిత్ర పటానికి నివాళులు

**ఖమ్మం అర్బన్, జులై11(ప్రభాత వార్త )**
తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం ఐఎన్టియుసి 327 యూనియన్ సీనియర్ కార్మిక నాయకులు మందడపు శ్రీనివాసరావు అమ్మ స్వరాజ్యం చిత్ర పటానికి మున్నూరు కాపు నాయకులు, విద్యుత్ సంఘం నాయకులు శనివారం నివాళ్లు అర్పించారు. ఈ నెల 1న అనారోగ్య కారణంగా మరణించిన విషయం విధితమే. విద్యుత్ నాయకులు ఎన్ పి డి సి ఎల్ మాజీ డైరెక్టర్ బుగ్గ వీటి వెంకటేశ్వర్లు రాష్ట్ర విద్యుత్ ఉద్యోగ సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, ఐ ఎన్ టి యు సి నాయకులు కొత్త సీతారాములు, కాంగ్రెస్ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మున్నూరు కాపు నాయకులు, పాదిల రవికు మార్, ఆకుల గాంధీ, శెట్టి రంగారావు, జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, కోశాధికారి మదూరి పూర్ణ చందర్రావు, ట్రస్టు బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్స



య్య, సముద్రాల శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ రాపర్తి శరత్, జి శ్రీదేవి, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకుతోట ఉపేందర్, కొరం ఉప్పలయ్య, నాంపల్లి శంకరయ్య పాల్గొన్నారు.




# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**టేకులపల్లి, ప్రభాతవార్త:**
అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను ఉదయం 9:30 గంటల ప్రాంతంలో తడికలపూడి ఎక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీ చూస్తుండగా లక్ష్మీదేవి పల్లి మండలం రామదాసు తండా గ్రామానికి చెందిన నునావత్ రమేష్ 37 సం వ్యక్తి ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 28 టి 1656 నెంబర్ ట్రాక్టర్ ను ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా శంభుని గూడెం ముర్రేడువాగు నుండి ఇల్లెందుకు న్ణి తరలిస్తుండగా పట్టుకొని ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు టేకులపల్లి ఎస్సై తెలిపారు

# విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
కోయగూడెం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో ప్రైమరీ 20 మంది విద్యార్థులకు తన సొంత ఖర్చులతో నోట్ బుక్స్ అందజేసిన ఉపాధ్యాయుడు బి వెంకటేశ్వర్లు ఎస్ జి టి ఆశ్రమం పాఠశాల హెచ్ఎం నాగేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హాము, రవికుమార్, కిషోర్ సింగ్, రమాదేవి, మోతీలాల్, బద్రు, రమేష్, తదితరులు పాల్గొన్నారు

# రేపు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని

**ఖమ్మం వైద్య విభాగం, జులై 11(ప్రభాత వార్త )**
వర్షాకాలంలో డెంగ్యూపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు అన్నారు. రేపు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నేపథ్యంలో పట్టణంలోని కొత్తూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బందితో మాట్లాడుతూ, జనాభా నియంత్రణ, తల్లిశిశు ఆరోగ్యం, సమతుల్య కుటుంబ వ్యవస్థ, బాలికల ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అర్హులైన ప్రతి విద్యార్థి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని, దీనివల్ల నులిపురుగుల వల్ల కలిగే రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదలలో ఆటంకాలు వంటి సమస్యలను నివారించవచ్చని వివరించారు. వర్షాకాలం ప్రారంభమైనందున దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రత్యేక అప్రమత్తత అవసరమని తెలిపారు. డెంగ్యూ నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీటి నిల్వ పాత్రలను తరచూ శుభ్రపరచాలని, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, కూలర్లలో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే స్వీయ వైద్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అనంతరం పాఠశాల వంటగదిని పరిశీలించి, ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సదుపాయాలు, వంట పాత్రల శుభ్రత, ఆహా ర నిల్వ విధానాలను తనిఖీ చేశారు. విద్యార్థినులకు నాణ్యమైన, పోష కాహారం అందించేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. హెచ్‌పీవీ టీకా యొక్క ప్రాముఖ్యతను వివరించిన డాక్టర్ డి. రామారావు, అర్హులైన బాలికలు తప్పనిసరిగా హెచ్‌పీవీ టీకా తీసుకోవాలని, ఈ టీకా భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా తమ కుమార్తెలకు టీకా వేయించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులను సబ్బుతో తరచూగా కడుక్కోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవరుచుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని డాక్టర్ డి. రామారావు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి, పి హెచ్ సి ఎం వి పాలెం నుంచి మరియు హెచ్ఈఓ బద్రు ఆశాలు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభావార్త , జులై 11:



తెలంగాణ రాష్ట్ర శాసనసభ షెడ్యూల్డ్ తెగల సంక్షేమ కమిటీ (ఎస్టీ) చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్టీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైనందుకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు మంత్రి పొంగులేటి హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలుతెలిపారు.

## పోడు సాగుదారులకు పట్టాలివ్వాలి : కనకయ్య

మణుగూరు, ప్రభాతవార్త, జులై 11:



గిరిజనుల సాగులో ఉన్న ప్రతి ఎకరా పోడు భూమికి పట్టాలు ఇవ్వాలని, ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13న నిర్వహించే చలో ఐటీడీఏ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. శనివారం మణుగూరులోని శ్రామిక భవనంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2005 అటవీ హక్కుల చట్టాన్ని నీరుగార్చేందుకు అటవీ అధికారులు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో జరిగిన పోరాటాల ఫలితంగా 51 వేల మందికి పట్టాలు ఇచ్చినా, ఇంకా 31 వేల మందికి పైగా అర్హులు మిగిలిపోయారని, వారికి కూడా తక్షణమే హక్కు పత్రాలు అందించాలన్నారు. నేటి ఆధునిక కాలంలో ట్రాక్టర్లను సీజ్ చేస్తూ, నాగళ్లతోనే దున్నాలనడం సరైన నిబంధన కాదన్నారు. అలాగే ఛత్తీస్‌గఢ్ నుండి వలస వచ్చి దశాబ్దాలుగా ఇక్కడే అడవిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీలకు కూడా పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని కనకయ్య హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు కొడిశాల రాములు, నంద ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరం విజయవంతం

మణుగూరు, ప్రభాతవార్త, జులై 11:



ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం, హైదరాబాద్ శంకర్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మణుగూరులోని అశోక్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో మొత్తం 266 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 32 మందిని శస్త్రచికిత్సకు ఎంపిక చేశారు. వీరికి హైదరాబాద్ శంకర్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్స, లెన్స్ అమరిక, మందులు, భోజనం,రవాణా సౌకర్యం కల్పించనున్నారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం కమిటీ సభ్యులు రేఖ రాజశేఖర్, పెద్దిరెడ్డి గోపిరెడ్డి, గునిగంటి చందర్, సుంకు కనకరాజు, నమ్మి జగదీష్, సురేష్, కాసర్ల అనిల్, కె. శ్రీహరి, కపిల్ రాజు, రేవంత్, అజ్మీరా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగిద్దాం....



తల్లాడ జులై 11: ప్రభాత వార్త

తల్లాడ మండల కేంద్రంలో టి యు సి ఐ.... సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 2 వర్ధంతి సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలతో నివాళులర్పించి జోహార్లు చెప్పారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్ కె లాల్మియా మాట్లాడుతూ కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ డిగ్రీ విద్యను మధ్యలో వదిలేసి అజ్ఞాతంలోకి వెళ్లి నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం పోరాడారు. తన 50 సంవత్సరాల ప్రజా ఉద్యమంలో భూమికోసం భుక్తి కోసం ఈ దేశం విముక్తి కోసం పార్టీ ఎక్కడికెళ్లావంటే అక్కడికి వెళ్లి పని చేశారు. ఢిల్లీలో జరిగిన రైతు వ్యతిరేక నల చట్టాల ఉద్యమంలో కీలకంగా పాల్గొన్నారు. రైతు ఉద్యమంలో ఉత్తర భారతమంతా తిరిగారు. మండలం పిండిప్రోలు గ్రామం ఖమ్మం జిల్లా ఒక మధ్యతరగతి కుటుంబం అంతా ఉద్యమకారుల కుటుంబం పెద్దనాన్న రాయల అప్పయ్య తెలంగాణ ఉద్యమ పోరాట యోధులు. పెద్దన్న రాయల సుభాష్ చంద్రబోస్ 50 సంవత్సరాల అజ్ఞాత జీవితం గడిపిన వ్యక్తి. రాయల నాగేశ్వరరావు ఎంపీటీసీగా సర్పంచ్ గా ప్రజా జీవితం కొనసాగించిన వ్యక్తి వారి కుటుంబం అంతా త్యాగాల కుటుంబం కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ మాస్ లైన్ కేంద్ర కమిటీ చైర్మన్గా అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా పార్టీ రాష్ట్ర నాయకులుగా ఎన్నో సేవలు అందించారు. బయ్యారం గుండాల ఇల్లెందు కొత్తగూడెం సత్తుపల్లి టేకులపల్లి ప్రాంతాలలో పేద ప్రజలను ఐక్యం చేసి పోడు భూములను కొట్టించి పంచారు. ఆయన అకాల మరణం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అని అన్నారు ఈ కార్యక్రమంలో ధరావత్ రమణ తిరుపతి ప్రతాప్ వీరు బాబు రాంబాబు కృష్ణయ్య నరేష్ పాల్గొన్నారు

## సాగర్ కాలువ వద్ద రైతులు సంబరాలు

## మంత్రి తుమ్మలకు రుణపడి ఉంటాం



తల్లాడ జులై 11 :ప్రభాతవార్త

గోదావరి జలాలను సాగర్ కాలువల ద్వారా నీటిని విడుదల చేయడాని కి కృషి చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు బిల్లుపాడు రామచంద్రపురం సాగర్ కాలువ ల వద్దకు వెళ్లి సంబరాలు జరుపుకున్నారు జిల్లా రైతులు వరి నారు వేసుకొని నీళ్ల లేక ఆకాశమైతే చూస్తుండగా పత్తి విత్తనాలు రెండుసార్లు వేసి తెమశాతం లేకపోవడంతో ఎండిపోగా రైతులు తమ నారుమళ్లను కాపాడాలని మంత్రికి విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో ప్రభుత్వం ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో 45 గంటల్లో తల్లాడ మండలానికి చేరుకోవడంతో అన్నారుగూడెం గోపాల్పేట మల్లారం వెంగన్నపేట అంజనాపురం తెల గారం రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు శనివారం మూడు గ్రామాల రైతులు జక్కంపూడి కిషోర్ సమక్షంలో రైతులు మెయిన్ కెనాల్ వద్దకు వెళ్లి పూలు చల్లారు ఈ సందర్భంగా తుమ్మల కు రుణపడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచులు ఏ కృష్ణవేణి డి వెంకటేశ్వరరావు తోట రామారావు సునావత్ వెంకటేశ్వర్లు ఎన్నిక అనంత రాములు రుద్రాక్ష నరసింహా చారి తదితరులు పాల్గొన్నారు

## లారీ ఢీకొని ఒక వ్యక్తి మృతి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::

లారీ అతివేగంగా వచ్చి ఎక్సెల్ బండిని ఢీకొట్టడంతో ఒక వ్యక్తి మృతి చెందినట్లు వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తెలిపారు. ములుగు మండలం మల్లంపల్లి గ్రామానికి చెందిన చిరు వ్యాపారి తుర్పాటి పెద్దులు (55) రోజువారిలో భాగంగా తన వ్యాపారం చేసుకుంటున్న క్రమంలో జాతీయ రహదారి 163 లోని లింగాపూర్ గ్రామ శివారులో శనివారం ఉదయం తన వాహనంపై వెళ్తుండగా వెనుక నుండి అతివేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో లారీ కిందపడి పెద్దులు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదం కావడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది.




## కొండెక్కిన కోడి గుడ్డు ధర

దమ్మపేట రూరల్ జూన్ 11 ప్రభాతవార్త:

సామాన్యులకు అందుబాటులో ఉండే కోడిగుడ్డు ధర కొండెక్కింది. కోడిగుడ్డు తినటం వలన శరీరానికి కావలసిన ప్రోటీన్లు, విటమిన్లు, పుష్కలంగా ఉంటాయి. ప్రతిరోజు గుడ్డు తినడం వలన కండరాలు దృఢంగా మారడమే కాకుండా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. దీనితో వాకింగ్, జాగింగ్, చేసేవారు అధిక బరువు నియంత్రణ కోసం గుడ్డు తినే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. గడిచిన వేసవిలో దిగుబడును తగ్గడల ప్రస్తుత వినియోగం పెరగడంతో కావలసినంత గుడ్డు దిగుబడి లేకపోవడంతో గుడ్డు ధర బాగా పెరిగింది.గుడ్డు ధర పెరుగుదలతో సామాన్య, మధ్యతరగతి ప్రజలకు భారమైంది.అధిక ధరలు పెట్టి కోడి, మేక, మాంసం తినలేక కోడి గుడ్డుతో సరిపెట్టుకున్న సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఇప్పుడు గుడ్డు భారమైంది. ఒక కోడిగుడ్డు ధర ప్రస్తుతం గ్రామాలలో రూ: 8 ఉంది. చికెన్ కిలో రూ:300/మటన్ రూ:1000/ఉండడంతో చికెన్, మటన్, సామాన్యులు కొనలేక కోడిగుడ్డు తో సర్దుకుంటున్నారు. ఇప్పుడు గుడ్డు ధర కూడా ఆకాశాన్ని అంటడంతో సామాన్యులకు, మాంస ప్రియులు గుడ్డు దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది. గుడ్డు ధర అందుబాటులోకి రావాలని, సామాన్య మధ్యతరగతి ప్రజలు కోరుకుంటున్నారు.

## 13న ఛలో ఐటిడిఎను విజయవంతం చేయాలి

అశ్వారావుపేట అర్బన్, జులై 11 ప్రభాతవార్త:



ఏజెన్సీ ప్రాంత గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 13నసిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించనున్న "ఛలో ఐటిడీఏ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య పోడు సాగుదారులకు పిలుపునిచ్చారు. శనివారం ప్రకటనలో ఆయన మాట్లాడుతూ పోడు సాగు చేస్తున్న ప్రతి గిరిజన కుటుంబానికి అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పట్టాలు మంజూరు చేయాలని, ఇప్పటికే హక్కు పత్రాలు పొందిన సాగుదారులకు ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని వెంటనే వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజనుల భూమి హక్కులు, జీవనోపాధి పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి పోడు సాగుదారులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరై తమ హక్కుల సాధనకు ఐక్యంగా నిలవాలని పుల్లయ్య పిలుపునిచ్చారు.

## సింగరేణి అధికారుల దీక్షలకు సిపిఐ మద్దతు



మణుగూరు, ప్రభాతవార్త, జులై 11:

సింగరేణి అధికారుల న్యాయమైన సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి డిమాండ్ చేశారు. గత 13 రోజులుగా అధికారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని శనివారం సిపిఐ నాయకులు సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పుల్లారెడ్డి మాట్లాడుతూ.. లాభాల్లో ఉన్న సింగరేణిని ప్రభుత్వాలు ప్రైవేటుపరం చేయాలని కుట్ర పన్నుతున్నాయని మండిపడ్డారు. సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్న అధికారులను చిన్నచూపు చూడడం తగదన్నారు. అధికారులకు రావాల్సిన బెనిఫిట్స్, జీతాల అప్‌గ్రేడేషన్, పి.ఆర్.పి బకాయిలను వెంటనే చెల్లించాలని, పారదర్శకమైన ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే అధికారులతో కలిసి సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మికుమారి, దుర్గాల సుధాకర్, జక్కుల రాజబాబు, గద్దం వెంకటేశ్వర్లు, తోట రమేష్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా సమగ్ర అభివృద్ధికి రూ.411 కోట్లకు పైగా నిధులు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

*వైరా టౌన్ జూలై 11 (ప్రభాతవార్త)*

వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, వైరా మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో వైరా మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.53.82 కోట్ల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. అలాగే వైరా పట్టణంలో సుమారు రూ.50 కోట్ల వ్యయంతో 100 పడకల ఆధునిక ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు.వైరా మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అదనంగా రూ.15 కోట్ల నిధులు మంజూరు చేయించామని, రింగ్ రోడ్డు, రిజర్వాయర్ సెంటర్ లైటింగ్, డ్రైనేజీ పనుల కోసం రూ.1.5 కోట్లు కేటాయించి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. లాలాపురం నుండి వైరా వరకు రూ.5 కోట్లతో నిర్మించిన రహదారిని ప్రజలకు అంకితం చేసినట్లు పేర్కొన్నారు. రింగ్ రోడ్డు సెంటర్ నుంచి గ్రీన్‌ఫీల్డ్ హైవే వరకు సుమారు రూ.12 కోట్ల వ్యయంతో రోడ్ల విస్తరణ, సెంటర్ డివైడర్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, త్వరలో పూర్తవుతాయని తెలిపారు. గంటలపాడు నుంచి సాయిబాబా టెంపుల్ మెయిన్ రోడ్డు వరకు రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు.వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి రూ.3 కోట్లు, ఇంటిగ్రేటెడ్ మండల అధికారుల కార్యాలయ సముదాయం నిర్మాణానికి రూ.10 కోట్లు, మెయిన్ రోడ్డులో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.7.5 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. వైరా జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.4 కోట్లు, గ్రంథాలయ అభివృద్ధికి దాదాపు రూ.1 కోటి నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. అమృత్ పథకం కింద రూ.26 కోట్లతో వాటర్ ట్యాంకులు, పైప్‌లైన్ వ్యవస్థను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. వైరాకు ప్రత్యేకంగా డీఈ విద్యుత్ కార్యాలయం, వీఆర్వో కార్యాలయం, సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం సుమారు రూ.5 కోట్ల నిధులు సమకూర్చి త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ కాలనీలో సోమవారం చెరువు పొంగిపొర్లే సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను శాశ్వతంగా పరిష్కరించేందుకు రూ.6 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. గత మూడేళ్ల కాలంలో వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి మొత్తం రూ.411 కోట్లకు పైగా నిధులు తీసుకువచ్చామని ఎమ్మెల్యే తెలిపారు. పేదల సంక్షేమం కోసం మొదటి విడతలోనే 500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు, 2,000కు పైగా రేషన్ కార్డులను అర్హులైన నిరుపేదలకు అందించామని చెప్పారు. ప్రజల వైద్య అవసరాల కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా దాదాపు రూ.3 కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు, అలాగే ఎల్ఓసీల రూపంలో మరో రూ.3 కోట్ల మేర వైద్య సహాయం అందించినట్లు తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 400కు పైగా చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. వైరా పట్టణ సుందరీకరణలో భాగంగా అయ్యప్పస్వామి ఆలయం నుంచి తల్లాడ రోడ్డు బాటిలింగ్ యూనిట్ వరకు, అలాగే రింగ్ రోడ్డు సెంటర్ నుంచి మార్కెట్ యార్డ్ వరకు ఫుట్‌పాత్ నిర్మాణానికి రూ.10 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కమ్మ కళ్యాణ మండపం నుంచి బాటిలింగ్ యూనిట్ వరకు బీటీ రోడ్డు, ఫుట్ పాత్ ప్రతిపాదనల కోసం రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. వైరా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయించామని, యువత క్రీడా ప్రోత్సాహం కోసం మినీ స్టేడియం ప్రతిపాదనలు కూడా ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు. గత మూడేళ్లలో వైరాకు ఎన్నడూ లేనంతగా అభివృద్ధి నిధులు తీసుకువచ్చి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, వైరా సుందరీకరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం గర్వకారణమని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మున్సిపల్ చైర్మన్ శ్రీమతి డాక్టర్ కాపా చంద్రకళ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ మురళీకృష్ణ, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి డానియలు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, కౌన్సిలర్స్ పణితి సైదులు, మోర్ శ్రీకాంత్, ధీరావత్ వెంకటేశ్వర్లు, వేముల రత్నాకర్, ఉంద్రు శ్యాంబాబు, మిట్టపల్లి నాగి, గోరంట్ల పిచ్చారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలేటి నరసింహారావు, పెద్దపోలు లక్ష్మయ్య, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, జవ్వాజి అశ్విని నాగరాజు, బండారు నాగరాజు, షేక్ బాబ్జాని, భిక్యా, భూక్య బాలాజీ, గూడూరు శేషరెడ్డి, కంభంపాటి సత్యనారాయణ, పాల్గొన్నారు.



# కరాటిలో ఉత్తమ ప్రతిభ చాటుకున్న వైరా విద్యార్థులు

*వైరా టౌన్ జూలై 11 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్రంలో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో ఇటీవల విజయన్ మార్షల్ ఆర్ట్స్ సంస్థ నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ కరాటే పోటీల్లో వైరా పట్టణానికి చెందిన చోటా ఖాన్ కరాటే టీమ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కరాటే పోటీల్లో ఇంటర్నేషనల్ స్థాయిలో 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కరాటే పోటీల్లో వైరా నుంచి తొమ్మిది మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. అత్యంత ప్రతిభ కనబరచిన 9 మంది విద్యార్థులకు విజయన్ మార్సల్స్ ఆర్ట్స్ సంస్థ మెడల్స్ సర్టిఫికెట్లు టీం నిర్వాహకులు రఘుకు అందజేశారు. సంస్థ అందజేసిన మెడల్స్ సర్టిఫికెట్లను లయన్స్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ, ఎస్సై పి.రామారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు, కరాటే మాస్టర్ గుంటి రెడ్డి రఘు విద్యార్థులకు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి విద్యార్థులు చదువుతోపాటు కరాటేను వినియోగించుకోవాలని కోరారు, కరాటే ఆత్మరక్షణకు ఆరోగ్యకరంగా ఉండేందుకు ఎంతో ఉపయోగప డుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డాక్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, ఎస్ఐ పి రామారావు, డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు, కరాటే మాస్టర్ గుంటి రెడ్డి రఘు, లైన్స్ క్లబ్ ప్రతినిధులు ఏపూరి రాజారావు, వజినేపల్లి చక్రవర్తి, అప్పం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే.

**ఏన్కూరులో బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు.**

**బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు నల్ల బోతుల రమేష్.**

*ఏన్కూరు, జూలై 11, ప్రభాతవార్త :*

తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని..బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ అన్నారు. మండల కేంద్రమైన ఏనుకూరు ప్రధాన సెంటర్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి..కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి..మిఠాయిలు పంచి బండి సంజయ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి..శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యే క పూజలు నిర్వహించి..బండి సంజయ్ కుమా ర్ దీర్ఘాయుష్షు..ఆయురారోగ్యాల కోసం స్వామి వారిని ప్రార్థించారు.అనంతరం నల్లబోతుల రమేష్ మాట్లాడుతూ.. కార్పొరేట్ స్థాయి నుంచి..కేంద్ర మంత్రిగా బండి సంజయ్ కుమార్ ఎదిగారని..ఆయన అందరికీ ఆదర్శం అని ఆయన కొనియాడారు.దేశాభివృద్ధి..జాతీయవాద భావజాలం..ప్రజాసేవ పట్ల ఆయన చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని..ఆయురారోగ్యాలతో ప్రజలకు మరెన్నో సంవత్సరాలు సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.రాను న్న రోజుల్లో బండి సంజయ్ కుమార్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్య క్రమంలో బీజేపీ మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు మోరబోయిన కృష్ణ,సీనియర్ నాయకులు గుగ్గులోతు రాములు,నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.






# వర్షం కోసం రైతుల నిరీక్షరైతన్నల కంట కన్నీరు

## ఎండమావుల్లా మారిన వర్షాలు

*కారేపల్లి జూలై 11 ప్రభాతవార్త*

ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నిరాశ జనకంగా ఉండడంతో రైతులు తప్పని పరిస్థితుల్లో మెట్ట పంటలు పత్తి సాగుచేసిన మండల రైతాంగం పత్తి విత్తనాలు అంతంత మాత్రంగా మొలిచిన గత కొన్ని రోజులుగా సరైన వర్షాలు కురువకపోవడంతో వర్షపు నీరు కోసం రైతులు కంట కన్నీరు పెడుతూ నిరీక్షిస్తున్నారు. పత్తి మద్దతు ధర రైతులకు అనుకూలంగా ఉండటంతో మండలంలో అనేక మంది రైతులు మిర్చి విస్తీర్ణం తగ్గించి పత్తి సాగు వైపు మొగ్గు చూపారు వాతావరణ శాఖ వర్షాబావ పరిస్థితులు నెలకుంటాయని తెలిపిన జీవనాధారమైన రైతులు మెట్ట పంటలు సాగు చేయడంతో రైతాంగం పరిస్థితి నేడు అగమ్య గోచరంగా మారింది. ఎండమావుల్లా మారిన వర్షాలతో నేడు రైతులు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. వివరాల్లోకెళ్తే ప్రస్తుత వ్యవసాయ సీజన్ లో అనుకున్న



స్థాయిలో వర్షాలు కురవడంతో సింగరేణి మండల వ్యాప్తంగా రైతులు సుమారు 15000 ఎకరాలకు పైగా పత్తి సాగు చేస్తున్నారు. ప్రారంభంలో కురిసిన వర్షాలకు దుక్కులు దున్ని లక్షలాది రూపాయల పత్తి విత్తనాలను నాటారు. అయితే జూన్ జులై నెలలో ఒకేసారి ఎన్లీవో ప్రభావంతో వాతావరణం మార్పులు రావడం ఆశించిన స్థాయిలో పత్తి విత్తనాలు మొలవకపోవడంతో అనేక ప్రాంతాల్లో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి విత్తనాలు నాటిన క్రమంలో అవి మొలవకపోవడంతో మరల విత్తనాల కోసం పాకులాడాల్సిన పరిస్థితి నెలకొన్నదిదుక్కులు దున్ని పత్తి విత్తనాలు నాటుకుని నెల రోజులు కావస్తున్న వర్షాలు కురవకపోవడంతో రైతులు విత్తనాలను మొలకెత్తించేందుకు మోటర్ల ద్వారా, డ్రిప్ స్పింకర్లతో మొలకెత్తించుకునే ప్రయత్నం చేస్తున్నారు. కరెంటు కూడా సక్రమంగా ఉండడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే పరిస్థితి కొనసాగితే నాటిన విత్తనాలు మొలకెత్తకపోవడమే కాకుండా.. భవిష్యత్ అంధకారం అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఎకరాకు పదివేల రూపాయల పైన విత్తనాలు దున్నుడు ఖర్చులకు రైతులు ఖర్చు చేశారు.ముఖం చాటేసిన వరుణ్ణి రాక కోసం నిరీక్షిస్తున్నారు ఈ నెలలో అనుకున్న స్థాయిలో వర్షాలు పడడం లేదు. దీంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. గత రెండు రోజులుగా 35 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతల నమోదు కావడం మొలిచిన పత్తి మొక్కలు ఎండిపోయే ప్రమాదం నెలకొంది. ఇకపోతే మండల వ్యాప్తంగా చెరువులు కుంటల్లో నీరు లేకపోవడంతో వరి పంటపై తీవ్ర ప్రభావం చూపునున్నది. వరుణ దేవుడి రాకకోసం రైతులు ఆత్రుతగా ఎదురుచూస్తూ కలత చెందుతున్నారు. నెల రోజులుగా ఆశించిన వర్షాలు లేకపోవటంతో మండల వ్యాప్తంగా గ్రామాల్లో వారం రోజులుగా వరుణ దేవుడికి పూజలు చేస్తున్నారు.






## సత్తుపల్లి సింగరేణిలో ఉద్రిక్తత..

- బాయిబాట కొచ్చిన కవితకు చుక్కెదురు..
- కవితను కార్మిక నాయకులను అడ్డగించిన పోలీసులు
- గేట్ బద్దలగొట్టి లోనకొచ్చిన కార్మికులు....

సత్తుపల్లి జూలై 11 ప్రభాతవార్త:





ఖమ్మం జిల్లా సత్తుపల్లి సింగరేణి జేవీఆర్ ఓసీ2 లో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన బాయిబాట కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. కార్మికుల సమస్యలుతెలుసుకోవటానికి ఎస్ఎంఎస్ యూనియన్ నాయకులతో శనివారం సత్తుపల్లి జేవిఆర్ఓసి 2 కు వచ్చిన టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవితకు సింగరేణి అధికారులు గేట్లకి తాళాలు వేసి లోపలికి అనుమతించకపోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం టీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కవిత గేట్లు తోసుకుని లోపలికి వెళ్లారు. సింగరేణిలోనిఅమ్మవారి దేవాలయంలో టిఆర్ఎస్ అధినేత్రి కవిత ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలపై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంపై తీవ్ర విమర్శలు చేశారు.సత్తుపల్లి సింగరేణి యాజమాన్యం, కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. హెచ్ఎంఎస్ యూనియన్ నిజాలు చెబుతుంటే వాటిని జీర్ణించుకోలేక పోలీసులను అడ్డం పెట్టుకున్నారని కవిత విమర్శించారు. కార్మికుల హక్కుల కోసం గేట్లు బద్దలు కొట్టి అయినా లోపలికి రావాల్సి న పరిస్థితి వచ్చిందన్నారు.హెచ్ఎంఎస్ యూనియన్‌ను లోనికి రాకుండా గేట్లకు తాళాలు వేశారని, కార్మికులకు అండగా నిలవాల్సి న, ఐఎన్టీయూసీ, ఏఐటియుసి, యూనియన్లు యాజమాన్యంకోసంపనిచేస్తున్నాయని మండిపడ్డారు. ఏఐటీయూసీ యూనియన్ సిగ్గుపడాలని, దమ్ముంటే కార్మికుల హక్కులను కాపాడాలని సవాల్ విసిరారు.సింగరేణి ఆసుపత్రిని కేవలం రెండు పడకలతో నడుపుతున్నారని, కార్మికుల సంక్షేమం, వెల్ఫేర్, అభివృద్ధిని పూర్తిగా నిరక్ష ్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇల్లందు, మణుగూరులో ఉన్న పరిస్థితి సత్తుపల్లికి రాకూడదని, కొత్తగా వచ్చే సింగరేణి గనులను ప్రైవేట్‌కు అప్పగించవద్దని కవిత డిమాండ్ చేశారు.కార్మికుల పక్షాన ప్రశ్నించేందుకు వచ్చిన వారిని అడ్డుకోవడం సరైన విధానం కాదని, హెచ్ఎంఎస్ యూనియన్ తరఫున జీఎంను లేబర్ కోర్టుకు ఈడుస్తామని తెలిపారు. కార్మికుల హక్కులను కాలరాస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల హక్కులను అణగదొక్కుతోందని, ఆ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. కార్మికుల హక్కుల కోసం హెచ్ఎంఎస్ యూనియన్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

### - ఈనెల 20 నుండి రిలే నిరాహార దీక్షలకు దిగుతాం...

సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సరైన ప్రకటన చేయలేకపోతే ఈనెల 20 నుంచి హెచ్ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు గాందేయవాద పద్ధతిలో చేయటానికి నిర్ణయించామని టిఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎంతోమంది సింగరేణిలో రిటైర్మెంట్ కు వస్తున్న దృష్ట్యా డిపెండెంట్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న ఎంతోమంది నిరాశతో ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల యొక్క సమస్యలను అర్థం చేసుకొని ఈనెల 20వ తారీకు లోపు ప్రకటన చేయకపోతే రిలే నిరాహారక దీక్ష ద్వారాకాంగ్రెస్ సర్కార్ మెడ లు వంచి తీరుతామని ఈసందర్భంగా కవిత హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు బోడ జనార్ధన్, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు, సారన్న, సెంట్రల్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా ఇన్చార్జి గుట్టు కరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వనం నాగేందర్, కిషన్ నాయక్, సత్తుపల్లి ఇన్చార్జి జాగృతి సాగర్, ఎస్ఎంఎస్ నాయకులు ఆంజనేయులు, ఆస్కార్ ఖాన్, వరికుంట శ్రీనివాస్, సందీప్ రెడ్డి, ఉమామహేశ్వరరావు, రాము, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు..

- వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి...
- రామకృష్ణ మఠం అధ్యక్షులు బోధమయానంద మహారాజ్..

సత్తుపల్లి జూలై 11 ప్రభాతవార్త :





విద్యార్థులకు మార్కులతో పాటు క్రమశిక్షణ, నైతిక, మానవీయ విలువలను పెంపొందించడంఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని హైదరాబాద్ రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానంద మహారాజ్ అన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకుంటూ తమ బోధనా నైపుణ్యాలనుపెంపొందించుకోవాలని సూచించారు.సత్తుపల్లిలోని మాదరి ఫంక్షన్ హాల్‌లో శనివారం రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సౌజన్యంతో నిర్వహించిన ఉపాధ్యాయ వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఆదర్శ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుని పాత్ర అత్యంత కీలకమని, ఒక గొప్ప లక్ష ్య సాధన కోసం ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతోపనిచేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తు రూపుదిద్దుకునేది పార్లమెంటులో కాదు పాఠశాలలో అనిపేర్కొన్నారు.మైసూర్ రామకృష్ణ మిషన్ స్వామీజీ మహా మేధానంద, రామకృష్ణ మిషన్విజయవాడ ఉప కార్యదర్శి స్వామిజీ శితి కంటానంద మహారాజ్ మాట్లాడుతూవిద్యార్థులకు మార్కులతో పాటు మానవతా విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాభావాన్ని అలవర్చే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.ఉపాధ్యాయ వృత్తి ఒక తపస్సు లాంటిది దానినిప్రేమించాలివిద్యార్థులను తమ సొంత బిడ్డల్లా భావించాలని సూచించారు.సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద మాట్లాడుతూ గురువును గౌరవించడం అంటే సమాజాన్ని గౌరవించడమేనని అన్నారు. నిరంతరం నేర్చుకుంటూ, ప్రేమతో బోధిస్తూ, సమయపాలన పాటిస్తూ, ప్రతి విద్యార్థిని సొంత బిడ్డగా భావించి వారి విజయంలో తన విజయాన్ని చూసే వారే నిజమైన గురువులని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్పర్స న్ మహమ్మద్ రెహనా కమల్ పాష, ఎంఈఓ ఎన్ రాజేశ్వరరావు, ప్రవేట్ కళాశాలల ,పాఠశాలల జిల్లా కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరావు, ప్రవేట్ పాఠశాలల డివిజన్ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు, కౌన్సిలర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి, పట్టణ ప్రముఖులు మహమ్మద్‌కమలపాషా, టీచర్ అప్పారావు,విద్యార్థిని విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాగమయి ఆశీర్వాదాలు, పరామర్శలు

కల్లూరు, జులై 11, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చెన్నూరు గ్రామం లో శనివారం నిర్వహించిన పలు శుభ కార్యక్రమాల్లో, పలు పరామర్శ ల కార్యక్రమాల్లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, కల్లూరు ఎఎంసి చైర్మన్ బాగం నీరజ, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు, కల్లూరు మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్, కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొట్రూ అర్జున్ రావు, కల్లూరు పట్టణ అధ్యక్షులు ఉస్మాన్ మరియు చెన్నూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నూతన గ్రామ కమిటీ, కల్లూరు పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లూరుకు గోదారి జలాలు..

- మంత్రి తుమ్మల చొరవతోనే గోదావరి జలాలు...
- మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు....
- గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు, హారతులు....

కల్లూరు, జులై 11, ప్రభాతవార్త:



తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రత్యేక చొరవతో రేయంబగుళ్ళు పనులు చేసి అనుకున్న సమయానికి ముందే గోదావరి జలాలను కల్లూరు ప్రాంతానికి చేరుకున్నందుకు రైతాంగం పెద్ద ఎత్తున హర్షధ్వనాలు చేశారు. కల్లూరు మండలంలో కప్పల బంధం లాకులు వద్ద గోదావరి తల్లికి హారతులు ఇచ్చి పూజలు చేసిన మండల ప్రజలు నాయకులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక కృషి ఆయన చొరవతో వైరా రిజర్వాయికి చేరిన గోదావరి జలాలు పరవళ్ళు తొక్కుతూ శనివారం సాయంత్రం కల్లూరు మండల పరిధిలోని కప్పల బంధం లాకులు వద్దకు గోదావరి నీళ్లు చేరాయి . వర్షా బావ పరిస్థితి మూలాన పంటలు వేయటానికి సాగునీరు లేని ఈ పరిస్థితుల్లో గోదావరి నీళ్లు కల్లూరు మండలానికి రావడంతో ఆనందంలో ఆ మండల ప్రజలు సీనియర్ నాయకులు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, భాగం నీరజా చౌదరి, పసుమర్తి చంద్రరావు, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, మాధవరావు, కౌన్సిలర్ పుల్లారావు, కౌన్సిలర్ చిత్తలూరి నాగేష్, టౌన్ ప్రెసిడెంట్ ఉస్మాన్, రామకృష్ణ,శివకుమార్ నాయక్, ఎన్ ఎస్ వి , ఎమ్మెస్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## గిరిజనుల సాగులో ఉన్న ప్రతి ఎకరాకు పట్టాలు ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్

పెనుబల్లి, జులై 11, ప్రభాతవార్త:

గిరిజనుల సాగులో ఉన్న ప్రతి ఎకరాకు పట్టాలు ఇవ్వాలని, పోడు సాగుదారులపై ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం చలమాల సూర్యనారాయణ భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం పెనుబల్లి మండల కమిటీ సమావేశం గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములపై ఫారెస్ట్ అధికారులు అనేక రకాల నిర్బంధాలు సృష్టిస్తున్నారని అన్నారు. సాగులో ఉన్న మొత్తం భూమికి పట్టాలు ఇవ్వాలన్నారు. పోడు భూములకు త్రీ పేజ్ విద్యుత్, సాగునీటి బోర్లకు నిధులు కేటాయించాలన్నారు. ఉపాధి హామీ చట్టం స్థానాన కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబి గ్రాంజీ చట్టంతో గ్రామీణ పేదలు ఉపాధి కోల్పోతున్నారు. మొదట్లో ఆ చట్టాలు అమలు చేయమని చెప్పిన తెలంగాణ ప్రభుత్వం కేంద్ర పెద్దలు ఒత్తిడి తలొగ్గి తెలంగాణ అమలు చేయడం దురదృష్టకరం అని అన్నారు. గ్రామాలలో వ్యవసాయ కూలీలు, పేద ప్రజలకు కొత్త పెన్షన్లు మంజూరు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అర్హులైన వారందరికీ కొత్త పింఛన్లు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటికీ అమలు కాలేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిమట విశ్వనాథం, చిలక రామచంద్రు, తడికమళ్ళ చిరంజీవి, గొల్లమందల సరసమ్మ, పోతిని బుచ్చయ్య, లక్ష్మి, కలకోట వెంకటేశ్వరరావు, కండె సత్యం, మామిళ్ళ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుండె శస్త్రచికిత్స చేయించుకున్న మంగతాయి ఆరోగ్యంపై మంత్రి ఆరా..

## కుటుంబానికి ధైర్యం చెప్పిన మంత్రి

ప్రభాత వార్త ఖమ్మం రూరల్

: ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలుస్తూ మానవీయ కోణాన్ని మరోసారి చాటుకున్నారు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. ఇటీవల గుండె శస్త్రచికిత్స చేయించుకున్న తెల్దార్‌పల్లి గ్రామానికి చెందిన తమ్మినేని కృష్ణయ్య సతీమణి మంగతాయి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు శనివారం ఆమె స్వగృహానికి వెళ్లి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. మంగతాయి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి, ఆమెకు ధైర్యం చెబుతూ వైద్యులు సూచించిన విధంగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. శస్త్రచికిత్స అనంతరం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పూర్తి ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అవసరమైన సమయంలో తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మంగతాయి కుమారుడు, ఏదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్‌ను మంత్రి ఆప్యాయంగా



పలకరించి కుటుంబ పరిస్థితులను తెలుసుకున్నారు. చికిత్సకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుంటూ, భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా తెలియజేయాలని సూచించారు. మంత్రి స్వయంగా తమ ఇంటికి వచ్చి పరామర్శించడం పట్ల తమ్మినేని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధిగా ఎంతటి బాధ్యతలు ఉన్నప్పటికీ, ప్రజల ఆరోగ్య సమస్యలపై స్పందిస్తూ ఇంటి వద్దకే వచ్చి ధైర్యం చెప్పడం మంత్రి పొంగులేటి సేవాభావానికి నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ మాట్లాడుతూ, తమ తల్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు స్వయంగా ఇంటికి విచ్చేసి పరామర్శించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కుటుంబ సభ్యుల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టాల్లో అండగా నిలిచే నాయకుడిగా మంత్రి ప్రతి ఒక్కరి అభిమానాన్ని చూరగొంటున్నారని కొనియాడారు. మంత్రి రాక సందర్భంగా గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మంగతాయి త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. గ్రామ ప్రజలతో మంత్రి కొద్దిసేపు ముచ్చటించి వారి సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఏదులపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, కౌన్సిలర్లు బుర్ర మహేష్ బానోత్ నాగేంద్రప్రసాద్ కాంగ్రెస్ నాయకులు బండి జగదీష్ గజ్జి వీరబాబు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

తిరుమలాయపాలెర్డ్డి ప్రభాత వార్త 11 జులై

.తిరుమలాయపాలెం మండలంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన రెవెన్యూ , గృహ నిర్మాణాలు , పౌర సమాచారాల మంత్రి పొంగులేటి . శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి వ్యక్తికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందిస్తున్నామని పేద ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే వర్షాలు సకాలంలో పడనందున గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు పంటలను చూసి వేసుకోవాలన్నారు. కొక్కిరేణి గ్రామంలో గ్రామ పంచాయతీ ఆఫీసు లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్న క్రమంలో మంత్రిగారి దృష్టికి తీసుకురాగా కొత్త గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించుటకొరకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ,



రాష్ట్ర నాయకురాలు బేబీ స్వర్ణకుమారి , రాష్ట్ర నాయకులు రామసాయం నరేష్ రెడ్డి , ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ , ఆర్డీవో శ్రీనివాస్ , ఎమ్మార్వో లూథర్ విల్సన్ , ఎంపీడీవో షైక్ సిలార్ సాహెబ్ , డి ఈ వేణుగోపాల్ , బచ్చుడు గ్రామం మాజీ సర్పంచ్ రామసాయం హరితారెడ్డి అరవింద్ రెడ్డి, బచ్చోడు గ్రామ సర్పంచ్ మల్లికార్జున్, కాకరవాయి గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్, జూపేడ గ్రామ సర్పంచ్ వనవాసం నరేందర్ రెడ్డి, బీరోలు గ్రామ సర్పంచ్ దేవ బిక్షం , దమ్మాయిగూడెం గ్రామ సర్పంచ్ వినోద, సుబ్లేడ్ గ్రామ సర్పంచ్ స్వాతి సుమన్ రెడ్డి , దూదిమెట్ల వెంకట్, పాపా నాయక్ , కట్కూరి. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ లో వసతి సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలి

పినపాక, ప్రభాతవార్త, జూలై 11.



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బిసి హాస్టల్ లో ప్రభుత్వం అందిస్తున్న వసతి భోజన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని మండల కేంద్రం పినపాక బిసి హాస్టల్ వెల్ఫేర్ అధికారి అనుమండ్ల ప్రదీప్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ వసతి గృహాలలో ఉచిత వసతి,భోజనం,విద్యా సంబంధిత సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మెరుగైన విద్యను అభ్యసించాలని ఆయన కోరారు.విద్యార్థుల తల్లిదండ్రులు పూర్తి వివరాల కోసం సంబంధిత బిసి వెల్ఫేర్ హాస్టల్‌ను సంప్రదించాలని సూచించారు. హాజరయ్యే విద్యార్థులు చదువుతున్న పాఠశాల స్టడీ సర్టిఫికెట్,ఆధార్ కార్డు,కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డ్,బ్యాంకు అకౌంటు తో సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాలకు 9346026172 కు సంప్రదించాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు.

పినపాక, ప్రభాత వార్త, జులై 11.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామాల్లో బ్లీచింగ్ చల్లించాలని పినపాక ఎంపీవో శ్రీనివాసరావు గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు.మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సర్పంచుల సహకారంతో గ్రామాలలో బ్లీచింగ్ చల్లింపు కార్యక్రమాలు చేపట్టారు.ఇ బయ్యారం గ్రామంలో బ్లీచింగ్ చల్లింపు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని గ్రామపంచాయతీ సెక్రటరీ సంధ్య,సర్పంచ్ చంద్రరావు తెలిపారు. ప్రజలు తమ అవాస పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు.

## మృతుని కుటుంబానికి రేగా ఆర్థిక సహాయం.

అశ్వాపురం,ప్రభాతవార్త, జూలై 11:



వెంకటాపురం గ్రామపంచాయతీకి చెందిన సోయం శ్రీనివాస్ వారం రోజుల క్రిందట అనారోగ్యంతో మృతి చెందగా,వారి దశదినకర్మల ఖర్చుల నిమిత్తం పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు పదివేల రూపాయలను స్థానిక గ్రామపంచాయతీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుల చే వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడకం సాదు,మాజీ ఎంపిటిసి తాటి పూజిత,బొర్రా శ్రీనివాస్, కొండ్రు రాజు, మడకం శరత్ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## వంద పడకల హాస్పిటల్ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

తిరుమలాయపాలెం 11 జులై ప్రభాత వార్త.



మండలం. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నిర్మిస్తున్న 100 పడకల హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించిన సిపిఎం ప్రతినిధి బృందం హాస్పిటల్ లో సమస్యలపై సర్వే తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ప్రజా అవసరాల కోసం నిర్మిస్తున్న వంద పడకల హాస్పిటల్ నిర్మాణ పనులను సిపిఎం మండల ప్రతినిధి బృందం పనులను పరిశీలించడం జరిగింది అట్లాగే హాస్పటల్లో సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది వంద పడకల హాస్పిటల్ కావాలని అనేక ఉద్యమాల కారణంగా మంజూరైన వంద పడకల హాస్పిటల్ పనులు నడుస్తున్న సందర్భంగా సిపిఎం ప్రతినిధి బృందం పనులను పరిశీలించి వేగవంతంగా పనులు జరిపి ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అన్నారు ప్రధానంగా హాస్పిటల్లో ఎక్స్రే ప్లాంట్ , రామ కేర్ సెంటర్ , బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు సమస్యలతో కూడిన మెమోరాండాన్ని హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ కృప ఉషశ్రీ కి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యవర్గ సభ్యుడు పుల్లూరి నాగేశ్వరరావు, బిగినాటి మంగతాయారు, సర్పంచ్ కామల్ల సువార్త , మద్దినేని శ్రీనివాస్ , కొమ్ము నాగేశ్వరరావు , పప్పుల ప్రసాద్ , శాఖ కార్యదర్శి నిరుసుల వెంకటేష్ , పూల బోయిన ముత్తయ్య, సోమపొంగు రాము , కుమ్ము శంకర్, మద్దినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి: శ్రీ సిటీ వెంకట్రావు

## మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ



ప్రభాత వార్త ఖమ్మం రూరల్ :

మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళల ఆర్థిక ఎదుగుదల సమాజ ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుందని శ్రీసిటీ ఛైర్మన్ గరికపాటి వెంకట్రావు తెలిపారు. మాతృశ్రీ సంస్థ ఆధ్వర్యంలో శ్రీసిటీలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు శనివారం ఉచితంగా కుట్టు మిషన్లు అందజేశారు. గతంలోనూ కుట్లు, అల్లికలు నేర్చుకున్న మహిళలకు శ్రీసిటీ ఛైర్మన్ గా సొంత నిధులతో కుట్టు మిషన్లు అందజేసిన విషయం విధితమే. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ మహిళలు కేవలం మిషన్ నేర్చుకోవడానికి పరిమితం కాకుండా ఇప్పుడు ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని వ్యాపారపరమైన ఆలోచనలు చేయాలన్నారు. వివిధ సంస్థల నుంచి ఆర్డర్లు పొంది తద్వారా జీవనోపాధికి మార్గాన్ని ఏర్పరచుకోవాలని వెంకట్రావు సూచించారు. నేడు ఉన్న సమాజంలో మహిళలకు సైతం పలు అవకాశాలు వస్తున్నాయని వాటిని అందిపుచ్చుకున్న వారు ముందు వరుసలో ఉన్నారని ఆయన తెలిపారు. శ్రీసిటీ అనేది రాష్ట్రంలోనే ఒక ల్యాండ్ మార్క్ కానుందని దానికి అందరూ సహకరించాలన్నారు. కేవలం నివాస పరంగానే కాకుండా ఆరోగ్యపరంగా కూడా అన్ని వసతులు ఉన్నటువంటి ప్రాంతంగా తీర్చిదిద్దనున్నామని వెంకట్రావు తెలిపారు. ఇప్పటికే విద్య పరంగా చేయూతనిచ్చామని రానున్న కాలంలో మరిన్ని కార్యక్రమాలతో శ్రీసిటీని ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్రెడ్డి, రమేష్, మాజీ సర్పంచ్ పాండు పాల్గొన్నారు.

# ఒక్క కన్నుతో చేసిన అభివృద్ధి ఆరు కళ్లతో ఏమి చేశారు

- దూషణలే సీఎం రేవంత్ రాజకీయ ఎజెండా
- కేసీఆర్ కృషితోనే సీతారామకు నీళ్లు - కాంగ్రెస్‌కు క్రెడిట్ లేదన్న పువ్వాడ
- కాళేశ్వరం నీళ్లు వదలకుండా రైతులను నష్టపరుస్తున్నారు: పువ్వాడ
- తెలంగాణ ప్రయోజనాలపై రేవంత్‌కు చిత్తశుద్ధి లేదు: పువ్వాడ



**ఖమ్మం బ్యూరో ప్రభాతవార్త:** వ్యక్తిగత దూషణలు, వ్యక్తిత్వ హననమే సీఎం రేవంత్ ఎజెండాగా పెట్టుకున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. రోడ్డు ప్రమాదంలో జరిగిన దుర్ఘటన ఘటనలో తన కన్ను కోల్పోతే దానిని కించపరిచేలా సీఎం రేవంత్ మాట్లాడటం దిగజారుడు ధోరణికి అద్దం పడుతోంది అన్నారు. హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ నేతలకు ఏ అంగ వైకల్యం అడ్డు వచ్చిందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి జెడ్పీటీసీ వలె వ్యాఖ్యలు చేస్తున్నారని ఉన్న ఒక్క కన్ను తోనే ఎంత గొప్పగా పని చేసి ఘన విజయాలతో ఎంత అభివృద్ధి చేశానో ప్రజలకు తెలుసన్నారు. మంత్రిగా నేను ఒక్క కంటితో చేసిన పని ఇప్పుడు ఉన్న ముగ్గురు మంత్రులు 6 కళ్లతో ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తన మీద సీఎం, మంత్రులకు ఉన్న కక్ష తీర్చుకోవాలని కానీ ప్రజల మీద కాదని విషయ పరిజ్ఞానం లేక ముఖ్యమంత్రి స్థాయి మరిచి కన్ను లేదని పన్ను లేదని దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సీతారామ ప్రాజెక్టు కోసం కృషి చేశానని వ్యక్తిగత విమర్శలతో తాత్కాలికంగా సంతృప్తి పడతారు కానీ ఎల్లకాలం ఉండదని ఇచ్చిన హామీలు అమలు చేయక దొంకతిరుగుడు మాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. అన్ని దేవుళ్ల మీద ఒట్టు పెట్టి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసి రైతు భరోసా ను మూడు సీజన్లు ఎగవేశారు దాంతో పాటు 420 హామీల్లో ఏదీ సరిగ్గా అమలు చేయలేదని మీరు విమర్శించిన నా ఒంటి కన్నుతో గోదావరి వరదలను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలను రక్షించామని చెప్పారు. ఎల్ నినో ప్రభావం ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టు ను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కాళేశ్వరంలో నీరు పారుతుందని వాస్తవమని నీరు వదలకుండా రైతులను నిండా ముంచుతున్నారని విమర్శించారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టుకి శ్రీకారం చుడితే నేనే తెచ్చానని మంత్రి తుమ్మల చెప్పుకుంటున్నారని సీతారామ ప్రాజెక్టు కోసం 9 వేల కోట్లు ఖర్చు చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేసింది పెద్దగా ఏం లేదన్నారు. కాంగ్రెస్ మంత్రులు నెత్తిన చల్లుకుని నీళ్ల కేసీఆర్ చేసిన సీతారామ ప్రాజెక్టు కృషి వల్లనే అవి గోదావరిని కృష్ణా నదిలో కలపాలని ఏ నాయకుడు కృషి చేయలేదని కేసీఆర్ ఒక్కరే దానికి శ్రీకారం చుట్టారు అని కొనియాడారు. నీళ్లు దిగువకు పోతుంటే ఏపీలో పట్టిసీమ ద్వారా ఏపీ సీఎం చంద్రబాబు నీళ్లు ఎత్తి పోసుకుంటున్నారని రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజల ప్రయోజనాల పట్ల కనీస చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. గతంలో భద్రాచలం వరకు 25 లక్షల క్యూసెక్కుల నీళ్లు వచ్చాయని అప్పుడు కొట్టుకుపోని భద్రాచలం ఇప్పుడు ఎందుకు కొట్టుకుపోతుందని ప్రశ్నించారు. ఈ సమావేశంలో నాయకులు కూరాకుల నాగభూషణం, గుండాల కృష్ణ, బచ్చు విజయ్, పగడాల నాగరాజు, కర్నాటి కృష్ణ, బత్తుల మురళీ, నాగండ్ల కోటేశ్వరరావు, దామా లలిత్, మాటేటి కిరణ్, డౌలే సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ నిబద్ధత ఒకవైపు... 3 టౌన్‌లో ఆరోపణల పరంపర మరోవైపు!

- మట్కా మామూళ్లు.. భూ వివాదాల్లో దందా..
- అదృశ్యమైన మైనర్ కేసులో నత్తనడ?
- ఉన్నతస్థాయి విచారణ జరిపి వాస్తవాలు వెలికితీయాలంటున్న ప్రజలు

**కొత్తగూడెం క్రైమ్, జూలై 11 ప్రభాతవార్త:** జిల్లా పోలీసు శాఖను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో జిల్లా ఎస్పీ చేపడుతున్న సంస్కరణలు, అవినీతి నిరోధక చర్యలు, బాధితులకు న్యాయం చేయాలనే కృషి ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి. పోలీస్ స్టేషన్లలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపుపై ఎస్పీ తీసుకుంటున్న చర్యలు ప్రశంసలు అందుకుంటున్నాయి. అయితే,.. కొత్తగూడెం 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉందని స్థానికుల నుంచి తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎస్పీ ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని, కొందరి వ్యవహారశైలి పోలీసు శాఖ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం, రాత్రి 11 గంటల తర్వాత కూడా హోటళ్లు, బడ్డీ కొట్లు వద్దనుండి కూడా వసులు చేస్తున్నరని తెలుస్తుంది.. . అలాగే మట్కా నిర్వహిస్తున్న వారి నుంచి ప్రతి నెలా భారీ మొత్తంలో మామూళ్లు వసూలు చేస్తున్నారనే ప్రచారం సాగుతోంది. భూ వివాదాల పరిష్కారం పేరుతో కూడా పెద్దఎత్తున అక్రమ వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా, మార్చి నెలలో అదృశ్యమైన ఓ మైనర్ బాలిక ఆచూకీ ఇప్పటికీ లభించకపోవడం కుటుంబ సభ్యుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కేసు దర్యాప్తు వేగవంతం కాలేదని, బాధిత కుటుంబానికి న్యాయం ఎప్పుడు జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- అన్ని తానై కథ నడిపిస్తున్న హోంగార్డు.....**

గతంలో త్రీ టౌన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహించిన వ్యక్తిపై కలెక్షన్ల కోసమే విధులు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తాను ఎక్కడ విధులు నిర్వహించినా సరే సదరు అధికారి మన్ననలు పొందుతూ, కలెక్షన్ల సేకరణలో చేదోడు వాదోడుగా నిలుస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. పేరుకే హోంగార్డు గాని, చేసేది మొత్తం ఖిషాడో సీఐఖి పనులు అంటూ పోలీస్ శాఖలోని సిబ్బందే వ్యాఖ్యానిస్తున్నారని సమాచారం. ఇటీవల లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌నుండి బదిలీ అయినా, అక్కడ కూడా ఇదే తరహా వ్యవహారం కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారుల అండదండలు మెండుగా ఉండటంతో తాను ఆడింది ఆట, పాడింది పాటగా సాగుతుందని తోటి సిబ్బంది ఆరోపిస్తున్నారు.

**- ప్రజల డిమాండ్: ఉన్నతస్థాయి విచారణ జరపాలి..**

పోలీస్ స్టేషన్‌లోని ఒక హోమ్ గార్డ్ వ్యవహారశైలిపై కూడా పలు విమర్శలు వినిపిస్తున్నాయి. అధికార పరిధిని దాటి వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో, కొత్తగూడెం 3 టౌన్ పోలీస్ స్టేషన్‌పై వస్తున్న ఆరోపణలపై జిల్లా ఎస్పీ స్వయంగా దృష్టి సారించి, నిష్పాక్షికంగా ఉన్నతస్థాయి విచారణ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా పోలీసు శాఖపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# హరితహారానికి త్రివేణి శ్రీకారం

- మొక్కలు నాటిన విద్యార్థులు



**ఖమ్మం విద్యా విభాగం జులై 11, ప్రభాతవార్త:** "ఈరోజు ఒక మొక్క నాటుదాం... రేపటి భవిష్యత్తును కాపాడుదాం" అనే సందేశంతో త్రివేణి టాలెంట్ స్కూల్స్ ఆధ్వర్యంలో వనమహోత్సవం-2026 కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. తమ విద్యార్థులు పాఠశాల ఆవరణతో పాటు పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించారని, ఈ వనమహోత్సవం భూమాతను సంరక్షించే మహోన్నత ఉద్యమమని, ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన ఎల్ నినో ప్రభావం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పుల కారణంగా వర్షపాతం తగ్గి ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోందని తెలిపారు. ఇలాంటి పరిస్థితులను అధిగమించి భావితరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# తాడిచర్ల-2 కోసం అరెస్టులు, జాతా...

- ఎఐటియుసి పోరాట ఫలితమే...
- సముద్రాల సుధాకర్...



**సత్తుపల్లి జులై 11 ప్రభాతవార్త:** తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ తొలి ఉద్యమానికి శ్రీకారం చుట్టింది ఎఐటియుసినేనని సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్ తెలిపారు. 2013లోనే తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ సచివాలయాన్ని ముట్టడించి అరెస్టులకు గురైన ఘనత ఎఐటియుసి నాయకులదేనని పేర్కొన్నారు. అలాగే 2017 మే 12 నుంచి 18 వరకు "సింగరేణి జాతా" పేరుతో తాడిచర్ల-2 ప్రాజెక్టును సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ బస్సు యాత్ర నిర్వహించిన ఏకైక కార్మిక సంఘం ఎఐటియుసి మాత్రమేనని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మిగిలిన బొగ్గు బ్లాకులను కూడా సింగరేణికి కేటాయించి సంస్థ మనుగడను కాపాడాలని ఆయన డిమాండ్చేశారు. అదేవిధంగా, లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్‌పై విడుదలైన కవిత ప్రస్తుతం "బాయ్ బాట" పేరుతో కార్మికుల ముందుకు వచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. ఈ రోజు సత్తుపల్లి పర్యటనకు వచ్చిన ఆమెకు కార్మికుల నుంచి పెద్దగా స్పందన లభించలేదని పేర్కొన్నారు. కార్మికులు అన్ని పరిణామాలను గమనిస్తున్నారని సముద్రాల సుధాకర్ తెలిపారు.

# తెలంగాణలో కూడా పర్మినెంట్ రెసిడెన్స్ సర్టిఫికెట్ ఇవ్వాలి..

- రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి



**కొత్తగూడెం టౌన్, జూలై 1 ప్రభాతవార్త:** తెలంగాణ లో ఎస్ ఐ అర్ ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ జరుగుతున్న నేపథ్యంలో నీరు పేద మరియు మధ్యతరగతి వర్గాల్లో 2002 లిస్ట్ లో తమ, తమ బంధువుల పేర్లు లేనివాళ్లు ముఖ్యంగా ముస్లింలు, దళితులు ఇబ్బంది పడుతున్నరని భారత ఎన్నికల సంఘం కోరిన 12 రకాల పత్రాల్లో పి ఆర్ సి ఒకటని హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ కూడా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఈ విషయం పై వింతి పత్రాన్ని సమర్పించారని నయీమ్ ఖురేషి అన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఎస్ ఐ ఆర్ ని దృష్టిలో పెట్టుకొని ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కుని కోల్పోకూడదని పర్మనెంట్ రెసిడెంట్ సర్టిఫికేట్ జారీ చేస్తున్నారని ఇదే తరహాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా పి ఆర్ సి జారీ చేయాలని నయీమ్ ఖురేషి రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఆశ్రమ పాఠశాలలో సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూలై 11:మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ నాయకులు ఆశ్రమ పాఠశాలను సందర్శించి, విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలం చెందిందని ఆరోపించారు. గిరిజన విద్యార్థుల పట్ల , విద్యాలయాల పట్ల ప్రభుత్వ నిరక్ష్య వైఖరి అవలంబిస్తుందని అన్నారు. పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడిచినా నోట్ బుక్స్ ఇంతవరకు ఇవ్వలేదన్నారు. విద్యార్థినులు ఇంటి వద్ద నుంచి నోట్ బుక్స్, దుప్పట్లు, కాస్మోటిక్స్ తెచ్చుకునే దుస్థితిలో నేటి ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయన్నారు. నీటి వసతి లేక విద్యార్థినులు అవస్థలు పడుతున్నా కనీస చర్యలు చేపట్టడం లేదని అన్నారు. 6,7 తరగతుల విద్యార్థినులకు ఇంగ్లీష్ టెక్స్ట్ బుక్స్, నాలుగో తరగతి విద్యార్థినులకు తెలుగు టెక్స్ట్ బుక్స్ ఇంతవరకు ఇవ్వలేదన్నారు. విద్యార్థినులందరికీ యూనిఫాం సైతం తక్షణమే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి యాసా నరేష్, చందర్ రావు, రెడ్డిబోయిన గోవిందు, తాటి పద్మ, గార్లపాటి వెంకటి, బోడా ఆభిమిత్ర, జల్లిక రాధాకృష్ణ, ఇల్లంగి సీతారాములు, సరస్వతి, మల్లయ్య, దానయ్య, సామ్య తదితరులు పాల్గొన్నారు.